నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 7 జూన్ 2023

గుడిసెలు తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి





నవ తెలంగాణ మెదక్ టౌన్

హమాలీ కాలనీలో గుడిసెలు తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశం మెదక్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లేశం తెలిపిన వివరాలు ప్రకారం మెదక్ పట్టణంలోని హమాలీ కాలనీలో సర్వేనెంబర్ 248 బై ఒకటిలో కొంతమంది గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో ప్రాంతీయ సిద్దయ్య మరో 15 మంది వ్యక్తులతో కలిపి హమాలీ కాలనీలోని గుడిసెలు కూల్చి వేసి తగలబెట్టారు. గుడిసెలు తగలబెడుతున్న సమయంలో అడ్డుకున్న పేదలపై భౌతికంగా దాడి చేయడంతో వారు గాయపడ్డారు. గాయపడిన వారు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గుడిసెలు తగలబెట్టి పేదలపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

వృత్తిదారులకు సాయమేదీ?

యాంత్రీకరణ వేగంతో చేతి వృత్తులు కుదేలవుతున్నాయి. అయినా అదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలున్నాయి. స్వయం ఉపాధి పొందుతున్న చేతి వృత్తిదారులకు ఆర్థిక సాయం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీసీ కార్పొరేటషన్, 11 ఫెడరేషన్ల ద్వారా నాలుగున్నరేళ్లుగా రుణాలివ్వడం లేదు. తాజాగా చేతి వృత్తిదారులకు వంద శాతం సబ్సిడీతో కూడిన రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో ఆ సాయం ఎప్పుడిస్తారంటూ వృత్తిదారులు ఎదురు చూస్తున్నారు. వెంటనే వృత్తిదారులకు ఆర్థిక సాయం అందించాలని వృత్తిదారుల సంఘాలు కోరుతున్నాయి.





- 2017-18 తర్వాత రుణ సాయమే లేదు
- నాలుగున్నరేళ్లుగా బీసీ సంక్షేమానికి విరామం
- చేతి వృత్తిదారులకు రూ.లక్ష సాయమిస్తామని సీఎం ప్రకటన
- ఫైనల్‌కాని విధి విధానాల రూపకల్పన
- సాయం కోసం వృత్తిదారుల ఎదురుచూపు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కుల, చేతి వృత్తిదారులకు ఆర్థిక చేయతనందించేందుకు ఒక పథకాన్ని ప్రకటించారు. వృత్తిదారులకు రూ.లక్ష వరకు వంద శాతం సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయం అందించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. త్వరలోనే ఆర్థిక సాయం అందించే ప్రక్రియ షురూ అవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రకటించారు. సీఎం, మంత్రి ప్రకటనలతో చేతి వృత్తిదారుల్లో ఆశలు చిగురించారు. నాలుగున్నరేళ్లుగా ఏలాంటి ఆర్థిక సహాయం అందలేదు. కనీసం ఎన్నికల వేళనైనా సాయం అందితే చాలు అనుకున్నారు. ప్రకటనల మేరకు ప్రక్రియ వేగవంతంగా సాగితే తప్ప చేయూత అందించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరే పరిస్థితి ఉండదు.

విధివిధానాలపై కరసత్తు

చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకునే పేదలకు ఆర్థిక సహాయం అందించాలని బావించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు విధివిధానాలు ఎలా ఉండాలనే విషయాల్ని అధ్యయనం చేసి ఖరారు చేసేందుకు సబ్‌కమిటీ వేసింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో వేసిన కమిటీ చేసిన సూచనల మేరకు విధివిధానాల్ని ఖరారు చేసే బాధ్యతను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు అప్పజెప్పారు. ఇప్పటికే అధికారులు, బీసీ సంఘాల ప్రజాప్రతినిధుల సూచనలు తీసుకున్నట్లు తెలుస్తోంది. లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించేందుకు అనుసరించాల్సిన విధానం ఏమిటీ అనేది ఇంకా స్పష్టత రాన్నట్లు చెబుతున్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం క్యాటగిరి-1 కింద వంద శాతం సబ్సిడీతో క్యాటగిరి -2 కింద 70 శాతం సబ్సిడీతో రుణాలిచ్చే ప్రక్రియ కొనసాగుతుంది. వృత్తిదారులకు వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయాలిచ్చే స్కీమ్‌లో ఎవర్ని అర్హులుగా గుర్తిస్తారనేది స్పష్టంగా చెప్పట్లేదు. మార్గదర్శకాలు వచ్చిన వెంటనే లబ్దిదారుల్ని గుర్తిస్తామని అధికారులు చెబుతున్నారు.

2017-18 తర్వాత బీసీ సంక్షేమానికి విరామమే

బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాల ప్రక్రియ ఆగిపోయింది. ఎన్నికల ముందు 2017-18 ఆర్థిక సంవత్సరంలో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేశారు. లబ్దిదారుల్ని గుర్తించి గ్రౌంగిండ్ చేసే ముందు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఆ తర్వాత నాలుగున్నరేళ్లుగా కార్పొరేషన్ రుణాలివ్వట్లేదు. 11 ఎంబీసీ ఫెడరేషన్లున్నాయి. వీటికి రూడా రుణ మంజూరీ జగరలేదు. సంగారెడ్డి జిల్లాలో 2017-18లో క్యాటగిరి-1 కింద స్వయం ఉపాధి కోసం రూ.50 వేల ఆర్థిక సహాయం (వంద శాతం సబ్సిడీ) కోసం 766 మంది దరఖాస్తు చేశారు. వీరికి రూ.3.83 కోట్ల రుణాలు మంజూరు చేశారు. వీటిని గ్రౌండింగ్ చేయలేదు. క్యాటగిరి-2 కింద 70 శాతం సబ్సిడీతో రూ.2 లక్షల చొప్పున ఇచ్చే రుణాల కోసం 10 మంది దరఖాస్తు చేశారు. మెదక్ జిల్లాలో కూడా క్యాటగిరి-1 రుణాల కోసం 11 ఎంబీసీ ఫెడరేషన్ ద్వారా 850 మంది దరఖాస్తు చేశారు. సిద్దిపేట జిల్లాలో వంద శాతం సబ్సిడీ రుణాల కోసం 950 మంది వరకు దరఖాస్తు చేశారు. వీరికి రుణాలందలేదు. ఆ తర్వాత ప్రతి ఏటా ఇవ్వాల్సిన కార్పొరేషన్ రుణాలకు బడ్జెట్ రాకపోవడంతో దరఖాస్తుల స్వీకరణే జరగలేదు.

వృత్తిదారుల ఎదురుచూపు

చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం లక్ష రూపాయలిస్తామని ప్రకటించింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంబీసీలతో పాటు ఇతర వృత్తిదారులున్నారు. చేనేత, కల్లుగీత, రజక, నాయిబ్రాహ్మణ, ఉప్పర, శాలివాహన, మేదర, సగర ఇతర వృత్తులు చేసుకునే కుటుంబాలు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. గొల్లకుర్మలు, ముదిరాజ్‌లకు మాత్రమే ఉచిత గొర్రెలు, చేపల పంపిణీ చేసింది. ఇతర వృత్తిదారులకు తెలంగాణ వచ్చాక వారిని ఆర్థికంగా బలోపేతం చేసే పథకాలేవీ అమలు కాలేదు. తాజాగా వృత్తిదారులకు లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడంతో నిరుపేద వృత్తిదారులు సర్కారు సాయం అందుతుందనే ఆశతో ఉన్నారు.

వృత్తిదారులకు సాయం వెంటనే చేయాలి



సీఎం ప్రకటించినట్లుగా వృత్తిదారుల కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలి. రెండోసారి అధికారంలోకి వచ్చాక బీసీ కార్పొరేషన్ నుంచి రుణాలివ్వట్లేదు. సబ్సిడీ రుణాలకు బడ్జెట్ ఇవ్వకపోవడం వల్ల ఎంబీసీలు, బీసీల్లోని పేద వృత్తిదారులు నష్టపోయారు. ఎన్నికల కోసం కాకుండా వృత్తిదారుల్ని ఆదుకునేలా ఆర్థిక సహాయం అందేంచాలి.

– రమేష్, కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి

స్థలాభావం పేరిట దిగుమతి ఆలస్యం

- కొనుగోళ్లపై ప్రభావం
- ఇబ్బందుల్లో రైతన్నలు



నవ తెలంగాణ – సిద్దిపేట

ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి అందాలన్నా, వచ్చిన ధాన్యం అమ్ముకోవాలన్నా, అమ్మిన ధాన్యం రైస్ మిల్లులకు చేర్చాలన్నా , మిల్లుకు చేరిన ధాన్యం అన్ లోడింగ్ కావాలన్నా ప్రతి అంశంలో రైతన్నకు తిప్పలు తప్పడం లేదు. మొగిపురుగు, వడగండ్ల వాన, అకాల వర్షాలకు వడ్లు నేలరాలి రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అన్ని కష్టాలు తీరే మిగిలిన పంటను ప్రభుత్వానికి అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలలో జాప్యం జరుగుతున్నది. ఎండిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి బార్దాన్ రాక, అమ్మిన ధాన్యాన్ని తీసుకెళ్లే లారీలు లేక రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితులు ఉన్నాయి. చివరికి ధాన్యం మిల్లుకు చేరినప్పటికీ అక్కడ స్థలాభావంతో వాహనాలలోనే బస్తాలు ఉండటంతో రైతులు మిల్లు చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది. వాహనాలలో ఉన్నప్పుడు వర్షం కురిస్తే.. బస్తాలు తడిస్తే.. ఆ నష్టం రైతుకే అంటగడతారు మిల్లర్లు. దీంతో మిల్లుకు చేరిన ధాన్యం మిల్లులో దిగే వరకు రైతుల బాధలు వర్ణనాతీతం. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో యాసంగి సీజన్‌లో వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 3,31,000 ఎకరాలల్లో రైతులు వరిసాగు చేశారు. 7,97,219 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి ఉంటుందని అధికారుల అంచనా. 6 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఐకెపి అధ్వర్యంలో 219, పీఏసీఎస్ అధ్వర్యంలో 192, మెప్మా ఆధ్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలు, మొత్తంగా 416 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 2.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తోంది. గత యాసంగి (2021-22)లో 3,92,452 మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల వద్ద నుండి ప్రభుత్వం కొనుగోలు చేసింది. గత అనుభవాల ప్రకారం ఈ సీజన్ లో మరో లక్ష మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల నుండి కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా.

దిగుమతిలో ఆలస్యం.. రైతులకు శాపం

జిల్లా వ్యాప్తంగా 49 బాయిల్డ్, 96 రారైస్ మిల్లులు ఉన్నాయి. ఆయా రైస్ మిల్లుల్లో గత సీజన్లకు సంబంధించిన ధాన్యంతో నిండిపోయాయని, తాజాగా వచ్చిన ధాన్యం నిల్వ చేసుకోవడానికి స్థలం లేదన్న కారణంతో మిల్లర్లు దిగుమతిని ఆలస్యం చేస్తున్నారు. దీంతో కొనుగోళ్ల ప్రక్రియ మందకొడిగా సాగుతుండటంతో అన్నదాత కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన జిల్లా పౌరసరుఫరాల శాఖ అధికారులు మంగళవారం రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

అధికారుల అలసత్వమే పరిస్థితికి కారణమా..

గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడం, ప్రస్తుత పరిస్థితి కారణమా అంటే అవుననే సమాధానం వ్యక్తం అవుతోంది. అధికారుల అలసత్వం మూలంగానే మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే బియంగా మార్చి ప్రభుత్వానికి ఇవ్వకపోవడంతో రైస్ మిల్లులో ధాన్యం పేరుకుపోయింది. దీంతో ఇప్పుడు వచ్చిన ధాన్యం దించుకోవడానికి స్థలాభావం మూలంగా వాహనాల నుండి ధాన్యాన్ని దించకుండా ఉంచడంతో, కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి నెలకొందని రైతు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానకాలం సాగుకు పొలాలను సిద్ధం చేసుకోవాల్సిన రైతులు నేటికి కొనుగోలు కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులలో స్థలం లేకుంటే గోదాములలో రైస్ మిల్లు పేరిట నిల్వ చేయాలని, రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

25న మాజీ సైనికుల సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి: ఈ నెల 25న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ సైనికుల సంఘం సర్వ సభ్య సమావేశం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, కృష్ణ, మాజీ అధ్యక్షులు దశరథ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అత్యంత పారదర్శకంగా తెలంగాణ పారిశ్రామిక విధానం

- 9 ఏండ్లలో గణనీయమైన పారిశ్రామిక ప్రగతి
- అంతర్జాతీయ పరిశ్రమలకు కేంద్ర బిందువుగా హైదరాబాద్
- ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఉద్ఘాటన
- ఘనంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే మొట్టమొదటిసారిగా పరిశ్రమల అనుమతుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఏకగవాక్ష విధానం మూలంగా అంతర్జాతీయ పరిశ్రమలకు హైదరాబాద్ చిరునామాగా మారిందని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌తో కలిసి వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటు కోసం అనుమతులు, విద్యుత్తు, మానవ వనరులు, నీరు తదితర మౌలిక వసతులను కల్పించడంలో సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న విధానాల మూలంగా వేల సంఖ్యలో నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెనుముప్పుగా మారిందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను అంగట్లో సరుకుల వలె అమ్మేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా కాలుష్యానికి చిరునామాగా ఉండేదని.. కానీ నేడు సీఎం కేసీఆర్ పారిశ్రామిక రంగంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణల మూలంగా 90శాతం కాలుష్యం తగ్గడంతో పాటు, కాలుష్య రహిత పరిశ్రమలైన మెడికల్ డివైస్, ఎల్ఈడి లైట్లు, సాఫ్ట్వేర్ రంగ పరిశ్రమలకు పటాన్చెరు కేంద్రంగా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. గుండెలో వేసే స్టంట్ నుండి కళ్లద్దాల వరకు సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కు కేంద్రంగా మారిందన్నారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు కేవలం 15 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేస్తూ ప్రవేశపెట్టిన టిఎస్ ఐపాస్ విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పారిశ్రామిక రంగానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో దేశంలోని 29 రాష్ట్రాల ప్రజలు పటాన్చెరు నియోజకవర్గంలో జీవనం కొనసాగిస్తున్నారని, వారందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పరిశ్రమల అందించే సి ఎస్ ఆర్ నిధులతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో సంగారెడ్డి జిల్లాలో భారీ సంఖ్యలో నూతన పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సంగారెడ్డి జిల్లాలో 4306 పరిశ్రమలు ఉండగా తొమ్మిదేళ్ల కాలంలో నూతనంగా 2572 పరిశ్రమలు ఏర్పాటు కావడంతో పాటు 1,88,191 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఉత్తమ పారిశ్రామికవేత్తలు, కార్మికులు, చేనేత కార్మికులకు అవార్డులతో సత్కరించారు.ల్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రశాంత్, కార్మికులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు 5 కే రన్

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి(నేడు) బుధవారం ఉదయం 5:30 గంటలకు 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ యూ. భాస్కర్ రెడ్డి మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని యువతి యువకులు,ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఖైదీలు సత్ ప్రవర్తనతో మెలగాలి

సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి



నవ తెలంగాణ – సిద్దిపేట

ఖైదీలు సత్ ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా జైలును తనిఖీ చేసి, న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. జైల్లో ఖైదీలకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలయ్య, శ్రీకర్ రెడ్డి, వెంకటేశం, రాజ్యలక్ష్మి, జైలర్ వికాస్, సిబ్బంది మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రచారం చేపట్టారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తామని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం



నవ తెలంగాణ - సిద్దిపేట

కటుకం సంతోష్ కుమార్ జ్ఞాపకార్థం వారి తమ్ముడు కటుకం సంపత్ సహకారంతో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పి ఆర్ ఓ అయిత శంకర్, చకిలం వినోద, కటుకం సంగీత, శివకృష్ణ పాల్గొన్నారు.

హార్టెక్స్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

అక్రమంగా లాకౌట్ పెట్టి కార్మికులను తొలగింఇన హార్టెక్స్ పరిశ్రమపై వెంటనే చర్యలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బొల్లారంలోని హార్టెక్స్ కార్మికుల టెంట్ దగ్గరికి వెళ్లి మద్దతు తెలిపి మాట్లాడారు. అగ్రిమెంట్ చేయమని అడిగినందుకు 12 మందిని సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. హార్టెక్స్ పరిశ్రమ యజమాన్యం చట్ట విరుద్ధంగా లాకౌట్ చేసిందని.. వెంటనే లాకౌట్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా 17 రోజుల నుంచి లాకౌట్ చేసి కార్మికులను బ్లాక్ మెయిల్ చేస్తున్నదని, బెదిరింపులు గురిచేస్తున్నదని ఆరోపించారు. ఈ పరిశ్రమ యజమాన్యం కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, చట్టాలను తుంగలో తొక్కుతుందని, ఏ ఒక్క కార్మిక చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. కనీస వేతనాలు లేవని, పిఎఫ్ లేదని, అగ్రిమెంట్ చేయట్లేదని, ఏ ఒకటి కూడా సరిగా లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే పరిశ్రమ యజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. యజమాన్యం ఇప్పటికైనా దిగిరావాలని, అక్రమంగా చేసిన సస్పెండ్ లను వెంటనే ఎత్తు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం మొండివైఖరి మీద పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లఖన్ సింగ్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడాలి

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



నవతెలంగాణ-కోహెడ

మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. వ్యవసాయ శాఖ, విద్యుత్‌శాఖ, పశుసంవర్ధక శాఖ, ప్రాథమిక ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఇందిరాక్రాంతిపథం, పంచాయితీరాజ్‌శాఖలతో పాటు పలు శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కెజీబీవీ పాఠశాలలో వాటర్ సమస్య ఉందని దానిని పూర్తి చేయాలని సర్పంచ్ గాజుల రమేష్ సభ దృష్టికి తీసుకువచ్చారు. దానిని పూర్తి చెసేందుకు సహకరిస్తామన్నారు. వ్యవసాయశాఖ సమీక్షలో భాగంగా వరిధాన్యం సైజ్ చిన్నగా ఉందని కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని తిరిగి పంపిస్తున్నారని దీంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారన్నారు. అలాగే వరిధాన్యం విత్తనాలను రైతులకు నకిలీవి సరఫరా చేయకుండా ఆరంభంలోనె వాటిని గుర్తించి రైతులకు సమస్య రాకుండా చూడాలని పలువురు సర్పంచ్‌లు తెలిపారు. అలాగే ఈ నెల 8న గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు భోజనాలు పెట్టించాలని దానికి కావాల్సిన డబ్బులను జనాభా వారిగి ఇస్తుందని తెలుపడంతో సర్పంచ్‌లు ఆ నిధులు సరిపోవని అసహనం వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యేకు ఆహ్వాన ఫ్లెక్సీలో సర్పంచ్‌ల ఫోటోలు ఎందుకు ఏర్పాటు చేయాలేకపోయారని పలువురు సర్పంచ్‌లు ఒకింత నిరాశ పడ్డారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పలు గ్రామాలలోని చెక్‌డ్యాంల తీరును గూర్చి ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సావాలను అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, ఎంపీవో సురేష్, తహశీల్దార్ జావీద్ అహ్మద్‌లతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం సాగుకు అనువైన వరి రకాలు

గణనీయంగా పెరిగిన వరి సాగు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో సాగవుతున్న పంటలలో ప్రధానమైన పంట వరి. ముఖ్యమైన ఆహార పంట కావడంతో రైతులు వానాకాలంలో వరి సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల పెరిగిన నీటి వనరులతో వరి సాగు గణనీయంగా పెరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వానాకాలంలో సాగు చేసేందుకు అనువైన వరి రకాలను అందిస్తోంది.

దీర్ఘకాలిక రకాలు

సిద్ధి డబ్ల్యు జి.ఎల్ -44, సాంబమషురి బిపిటి -5204 సిద్ధి రకం సన్న గింజ కలిగి ఉండి ఎకరాకు 24 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఉల్లికోడు (బయోటైపు -1) ని కూడా తట్టుకుంటుంది. సాంబమషురి బిపిటి 150 రోజుల పంట కాలం, వానాకాలంలో సాగుకు అనుకూలం. ఒక ఎకరానికి 22 నుండి 25 క్వింటాళ్ల దిగుబడిని ఇస్తుంది. వెదజల్లే పద్ధతిలో సాగుకు అనుకూలంగా ఉంటుంది.

మధ్యకాలిక రకాలు

సన్నగింజ రకాలు వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, జగిత్యాల మషురి, పొలాస ప్రద, కృష్ణ, సోమనాథ్, ప్రాణహిత, మానేరు సోన, తెలంగాణ వరి-2 (డబ్ల్యూ జి ఎల్ -967) దొడ్డు గింజ రకాలు భద్రకాళి, సురేఖ, విజేత, వరంగల్ రైస్ -1(డబ్ల్యూ జి ఎల్ -915) వరంగల్ రైస్ -1 పొడవు, దొడ్డు గింజ నాణ్యత కలిగి అటుకులు, మరమరాలు తయారికి అనువైన రకం. 135 రోజులలో కోతకి వస్తుంది, ఎకరాకు 30-32 క్వింటాళ్ల దిగుబడి నిస్తుంది. వానాకాలంలో సాగుకు అనుకూలం. సుడిదోమ, అగ్గితెగులు, బాక్టీరియా, ఎండాకు తెగులును కొంత వరకు తట్టుకుంటుంది. ఆరుతడి వెద జల్లే పద్ధతిలో సాగుకు అనుకూలం.

సన్న గింజ రకాలు




తెలంగాణ సోన (-ఆర్ అన్ ఆర్ 15048), జగిత్యాల సన్నాలు, జగిత్యాల సాంబ, అంజన, నెల్లూరు మాషురి, తెలంగాణ వరి - 3, కూనారం రైస్ -1, కూనారం వరి-2 (కే ఎస్ ఎం -1638), వరంగల్ -2 (డబ్ల్యూ జి ఎల్ -962), దొడ్డుగింజ రకాలు జగిత్యాల రైస్-1 (జేజీఎల్ - 24423), కూనారం సన్నాలు (కె ఎస్ ఎం -118). బతుకమ్మ (జేజీఎల్ - 18047), కాటన్ దొర సన్నాలు ((ఎం టి యు -1010), తెల్ల హంస, ఎర్రమల్లెలు, శీతల్, రామప్ప వరి రకాల పంటలను రైతులు సాగు చేసుకుంటే వర్షాకాలంలో అధిక దిగుబడి సాధించేలా ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వివిధ వరి రకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు.

అధిక దిగుబడులు



వ్యవసాయ విశ్వవిద్యాలయం వర్షాకాలంలో సాగు చేసేందుకు అందించిన వరి రకాలతో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చు. దీర్ఘకాలిక ,మధ్యకాలిక, స్వల్పకాలిక రకాలలోని వరి వెరైటీ విత్తనాలను సాగు చేసుకోవాలి. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలి. రైతులకు అనుకూలమైన దిగుబడి వస్తుంది.

– నాగరాజు, మండల వ్యసాయాధికారి



సంగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా ఖాజాఖాన్



నవతెలంగాణ-కంది

సంగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా ఖాజా ఖాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఖాజా ఖాన్‌ను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఖాజా ఖాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ అప్పజెప్పిన ఈ బాధ్యతను వందశాతం పూర్తిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, సరళ పుల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కసలి బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, కరీం ఖాన్, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్ ప్యాక్ లేబుల్స్ శ్రీనుకి పారిశ్రామిక ప్రగతి పురస్కారం

- కలెక్టరేట్ చేతుల మీదుగా అవార్డు అందజేత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజైన మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా బొల్లారానికి చెందిన వెబ్ ప్యాక్ లేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీనుకి పారిశ్రామిక ప్రగతి పురస్కారం అవార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. తాను చేస్తున్న సేవల్లో భాగంగా ఈ అవార్డు తమకు రావడం.. మరింత బాధ్యత పెంచిందన్నారు.

సంగమేశ్వర ఎత్తిపోతల పథకానికి నేడు శంకుస్థాపన



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని చిన్నచెల్మడ గ్రామం వద్ద నేడు(బుధవారం) సంగమేశ్వర ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేయనునా్నరని.. కాబట్టి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ప్రారంభ స్థలాన్ని పరిశీలి ంచి అధికారులకు తగు మార్గదర్శకాలు జారీ చేశారు. మండలంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భూములు కోల్పోయి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని, ఈ గొప్ప కార్యక్రమం ద్వారా మునిప ల్లి, రాయికోడ్, రేగోడ్ మండల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ శివకుమార్ భారాస నాయకులు సాయికుమార్, వరణసి సతీష్ కుమార్, విజయ్ కుమార్ శశి కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలమ్మితే చర్యలు తప్పవు



నవతెలంగాణ-ఝరాసంగం

ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సహాయ వ్యవసాయ సంచాలకులు పుష్ప హెచ్చరించారు. మండల కేంద్రంలోని మల్లికార్జున, లక్ష్మి, వీరభద్ర వంటి తదితర ఫర్టిలైజర్ దుకాణాలను మంగళవారం సందర్శించి పత్తి విత్తనాలు, వివిధ రికార్డులను పరిశీలించారు. విత్తనాలను అమ్మే ముందు రిసిప్ట్‌లపై రైతుల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని, రైతులకు అమ్మకాల రసీదులను అందజేయాలన్నారు. వ్యాపారులు అధిక ధరలకు విత్తనాలను అమ్మిన ట్లయితే విత్తన చట్ట ప్రకారం హెచ్చరించారు. వ్యాపారులు విత్తన, ఎరువుల నిల్వల వివరాలను ప్రతిరోజు బోర్డుపై డిస్‌ప్లే చేయాలన్నారు. రైతులు వ్యవసాయ శాఖ నుండి అనుమతులు తీసుకున్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. ఆమె వెంట ఎస్సై అంబాజీ, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ లు ఉన్నారు.

కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని సిరిపుర గ్రామంలో హెల్త్ కార్డు ఉన్న ప్రతీ కార్మికుడికి న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సిఎస్సి హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించినట్టు డిస్ట్రిక్ కోఆర్డినేటర్ వెంకట్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణంలో పనిచేస్తు లేబర్ కార్డు ఉన్న ప్రతీ ఒక్క కార్మికుడికి ఉచితంగా పరీక్షలు చేశామన్నారు. ఈసిజిపి, ఎఫ్‌టి, ఆర్‌బిఎస్, బిపి పరీక్షలు చేసి సలహా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం లేబర్ కార్డు కలిగిన కార్మికులకు, బార్ బెండింగ్ ట్రేడ్‌లో 15 రోజులు పాటు శిక్షణ పొందిన వారికి.. నేషనల్ అకాడమిక్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో టీషర్ట్స్, హెల్మెట్, బ్యాగ్, బుక్, పెన్, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్టు న్యాక్ సంస్థ డైరెక్టర్ రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చ విజయ లక్ష్మి నరేందర్, ఉప సర్పంచ్ మమతా వీరేశం, పంచాయతి కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, తారాసింగ్, అపరంజి కుమార్, శేఖర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కార్మికుడికి నీలం మధు పరామర్శ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామానికి చెందిన జోగినాయుడు ఓ ప్రయివేటు పరిశ్రమలో పనిచేస్తు న్నాడు. అయితే ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో అతను గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మంగళవారం బాధితుడికి ఇంటికి వెళ్లి అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దని వారికి భరోసానిచ్చారు. ఎన్.ఎం.ఆర్ యువసేన తరపున రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దోమడుగు ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు నాగరాజు తనవంతు సాయంగా రూ.25 వేల అందించారు. నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపదలు వచ్చినా ఆదుకోవడానికి తాము సిద్ధంగా ఉన్న ట్టు నీలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, శంకరయ్య, వీరేష్, సాయి, సందీప్, మల్లేష్, గోపాల్,శంకర్, వీరేష్, నర్సింలు, అశోక్, కార్మిక సోదరులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.


చిన్నారి కిడ్నాప్‌కు యత్నం.. కాపాడిన ఆర్టీసీ సిబ్బంది



నవతెలంగాణ-పటాన్‌చెరు

బస్టాండ్‌లో ఆడుకుంటున్న ఓ మూడేండ్ల చిన్నారిని కొందరు దుండగులు కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించగా.. గమనించిన ఆర్టీసీ సిబ్బంది చిన్నారిని రక్షించారు. ఈ ఘటన పటాన్‌చెరు బస్టాండ్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లాలోని గోరేపల్లితాండాకు చెందిన సరోజ భాయికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. అయితే భార్య సరోజను చూడడానికి ఆమె భర్త రమేష్ తన మూడేండ్ల కూతురు శైలజతో బస్సులో పటాన్‌చెరు బస్టాండ్‌కు వచ్చాడు. అయితే రమేష్ కూడా అనారోగ్యంగా ఉండడంతో స్పృహ తప్పి పడిపోగా.. చిన్నారి పక్కనే ఆడుకుంటున్నది. ఇది గమనించిన కొందరు దుండగులు చిన్నారిని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు. ఇది గమనించిన ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వెంటనే చిన్నారిని రక్షించి అక్కున చేర్చుకున్నారు. పాపకు పాలు ఇచ్చి సేద తీర్చారు. 14 గంటలు చిన్నారికి తల్లి, తండ్రి లేని లోటు తీర్చారు. మంగళవారం చిన్నారి శైలజను తాత, మేన మామకు అప్పగించారు. సరోజ బాయి, రమేష్ దంపతులు తమ పాప క్షేమంగా దొరికినందుకు సంతోషం తో కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారి శైలజను తల్లిదండ్రులకు అప్పగించిన పటాన్‌చెరు ఆర్టీసీ సిబ్బందిని గోరేపల్లి తండా వాసులు, పారిశ్రామికవాడ ప్రజలు పలువురు అభినందించారు.

అదృశ్యమైన వ్యక్తి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా..



నవతెలంగాణ-పటాన్‌చెరు

బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన ఓ వ్యక్తి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా కనిపిం చాడు. మృతుడి వివరాలు తెలియరాకపోవడంతో రైల్వే పోలీసులు పూడ్చి పెట్టారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో మృతదేహాన్ని వెలికి తీసి వారికి అప్పగించారు. బీడీఎల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్కుల్ పరిధిలోని బాలాజీ ఓమినిలో నివాసం ఉంటున్న సోమ సతీష్(42) పాశమైలారం పారిశ్రామికవాడలోని కిర్బీ పరిశ్రమలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. కాగా తన భర్త డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదంటూ సతీష్ భార్య శ్రీదేవి ఈనెల ఒకటిన బీడీఎల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే గత నెల 31న మధ్యాహ్నమే రామచంద్రపురం మండలం తెల్లాపూర్ శివారులో గల రైల్వే ట్రాక్పై శరీరం ఛిద్రమైన స్థితిలో రైల్వే పోలీసులకు మృతదేహం లభ్య మయింది. వికారాబాద్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుడి ఆచూకీలభ్యం కాకపోవడంతో సోమవారం పూడ్చిపెట్టారు. వివరాలు తెలుసుకున్న మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మంగళవారం శవాన్ని వెలికి తీసి కుటుంబీకులకు అప్పచెప్పారు. కాగా పరిశ్రమ యజమాన్యం వేధింపుల తోనే తన భర్త మృతి చెందాడంటూ కుటుంబీకులు బంధువులతో శవంతో పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. యజమాన్యం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఇవ్వటంతో పాటు చట్టపరమైన బెనిఫిట్స్ అందజేస్తామని హామీ నివ్వడంతో ఆందోళన విరమించారు.

సాయం అందకపాయే



- పంట నష్టపోయిన రైతులను ఆదుకోని కరువు సాయం
- సుమారు 3 నెలల నుంచి ఎదురుచూస్తున్న అన్నదాతలు
- నేటికీ పైసా కూడా రాలేదని ఆవేదన
- అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగులోనూ అదే తీరు
- 5 ప్యాకేట్లు వేస్తే.. మూడింటికి సబ్సిడీ ఇస్తానన్న ప్రభుత్వం
- ఏడాది గడుస్తున్నా జమ కాని డబ్బులు

'ఆకలి తీర్చే రైతన్నకు ఎల్లవేళలా కష్టాలే వెంటాడుతు న్నాయి. పంట విత్తిన నాటి నుంచి చేతికొచ్చి విక్రయించే దాకా ఎన్నో ప్రతికూల పరిస్థితులు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. ప్రకృతి కోపానికి తోడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అన్నదాతకు ఆకలి కడుపులే మిగులుతున్నాయి. కంటికి రెప్పాలే కాపాడుకుంటున్న పంట అకాల వర్షాలకు కండ్ల ముందే నేలవాలడంతో రైతన్న కంటనీరు వరదనీటిలో కొట్టుకుపోతున్నది. కాగా దెబ్బతిన్న పంటలకు సాయం చేసి ఆదుకుంటామని ప్రభుత్వం ఇస్తున్న హామీలు.. పేపర్ ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. ఏప్రిల్ నెలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పదిరోజుల్లో సాయం చేస్తామన్న సీఎం హామీ.. నేటికీ అమలుకు నోచుకోకపో వడమే ఇందుకు ఉదాహరణ. దీనికి తోడు అధిక సాంద్రత పత్తి సాగుతో లాభాలూ అధికమంటూ రైతులతో సాగు చేయించనప్పటికీ.. విత్తనాల సబ్సిడీ డబ్బులు ఏడాది గడిచినా రైతుల అకౌంట్‌లో జమ కాలేదు. కాగా మళ్లీ సాగు సమయం వచ్చిందని.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.'

నవతెలంగాణ-ఝరాసంగం

గత ఏప్రిల్ నెలలో నోటి దాకా వచ్చిన పంటలు అకాల వర్షాల వల్ల నేలవాలాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెడితే చివరికి దుఃఖమే మిగిలింది. ఝరాసంగం మండలంలోని 8 వ్యవసాయ క్లస్టర్లలో అధికంగా సిద్దాపూర్ క్లస్టర్ కింద 250 ఎకరాల పంట నష్టం జరిగింది. వ్యవసాయ అధికారులు నేలవాలిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఎకరానికి పదివేలు పరిహారం ఇస్తామని గత మూడు నెలల క్రితం ప్రకటించారు. వ్యవసాయాధికారులు నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వే చేస్తారని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు విస్తృతంగా సర్వే నిర్వహించారు. కానీ పంట నష్ట పరిహారం ఇప్పటివరకు అందలే దు. ఒక ఎకరంలో 33శాతం పంట నష్టపోయినట్లైతేనే పరిహారం చెల్లించేందుకు పరిగణలోకి తీసుకోవాలని ఉన్నత అధికారుల ఆదేశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మూడు నెలలు కావస్తున్నా పంట సహాయం డబ్బులు నేటికీ అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోం యినట్లయితే రైతన్నలు ప్రభుత్వాల మీద ఆధారపడకుండా పంట బీమాను చెల్లిస్తే.. ఆత్మగౌరవంతో నిలవగలమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో 451 ఎకరాలలో 474 రైతులు వివిధ పంటలను సాగు చేసి నష్టపోయారు. ఝరాసంగం వ్యాప్తంగా వేల ఎకరాల్లో ఈ ఏడాది రైతులు మొక్కజొన్నను సాగు చేశారు. నష్టపోయిన వారిలో చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉన్నారు. అయితే పరిహారం రైతుల ఖాతాల్లో ఎప్పుడు జమవుతుందో స్పష్టమైన మార్గదర్శకాలు అందలేదని అధికారులు చెబుతున్నారు. పంటనష్టం వస్తుందా లేదా అని కొంతమంది రైతులు సందిగ్ధంలో మునిగారు.

అందనీ ద్రాక్షగానే కరువు సాయం..

నష్టం జరిగిన పంటకు మాత్రమే అధికారులు సర్వే చేసి అంచనా వేశారు. ఉదాహరణకు ఒక రైతు ఎకరం సాగు చేస్తే.. అకాల వర్షానికి రెండుగంటల్లో మొక్కజొన్న కింద పడితే దానిని మాత్రమే అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. దానికి మాత్రమే పరిహారం వస్తుందని స్పష్టం చేశారు. అయితే సర్వే జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ పరి హారం రాకపోవడంతో రైతులు సర్కారు సాయం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్వే చేసిన మరుక్షణంలోనే ఆన్లైన్ చేయాల్సి ఉందని, ఎక్కువ రోజులు ఆలస్యమైతే ఆన్లైన్లో రైతుల వివరాలు తీసుకోవడం లేదంటున్నారు. రైతులకు వెసులుబాటు సమయం కూడా ఇవ్వకుండా హడావిడిగా ఆన్లైన్ నవెూదు ప్రక్రియ జరిగిందని కొందరు రైతులు వాపోయారు.

నేటికీ అందని అధిక సాంద్రత పెట్టుబడి ఖర్చులు

పత్తిలో అధిక దిగుబడులను సాధించడం కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ అధిక సాంద్రత పద్ధతి (చేలో ఎక్కువ మొక్కలు వేయటం) లో పత్తి సాగును ప్రోత్సహిస్తున్నదని, ఈ పద్ధతిలో భాగంగా డివిజన్ వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా 150 ఎకరాల్లో రైతులతో సాగు చేయించడం పూర్తయింది. ఝరాసంగం మండల పరిధిలోని నర్సాపూర్, ఈదులపల్లి, పొట్టిపల్లి, మాచ్నూర్, బర్దిపూర్, గ్రామాలలో 50 ఏకరాలలో రైతులతో సాగు చేయించారు. ఈ పద్ధతి ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చని, రైతు 5 ప్యాకెట్ల పత్తి విత్తనాలు వేసుకున్నట్లయితే, ప్రభుత్వం నుండి 3 ప్యాకెట్లకు సబ్సిడీ అందిస్తుందన్నారు. అందుకు రైతు ముందుగా డబ్బులు వెచ్చించారు. ఈ పెట్టుబడిని రైతులు వెచ్చించి సంవత్సరం నడుస్తున్న నేటికీ డబ్బులు రాకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారు.

వివరాలను ఉన్నతాధికారులకు పంపించాం



యాసంగిలో మండల వ్యాప్తంగా 451 ఎకరాలలో 474 మంది రైతులు సాగుచేసిన వివిధ పంటలు అకాల వర్షాలకు నష్టం జరిగిన్నట్లు సర్వే ద్వారా గుర్తించాం. ప్రతి రైతు పంటను పరిశీలించాం. రైతుల నుంచి బ్యాంక్ అకౌంట్ ఖాతాలను, ఆధార్ కార్డు నెంబర్లను సైతం ఆన్లైన్లో పొందుపరచడం జరిగింది. నష్టపరిహారం అనేది ప్రభుత్వం నుంచి రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతుంది. నష్టంపరిహారం గురించి ప్రభుత్వం నుంచి ఏ ఆదేశాలు వచ్చినా రైతులకు తెలియజేస్తాం. ప్రభుత్వం నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటుంది. గత ఖరీఫ్ సీజన్లో మండలంలోని ఐదు గ్రామాలలో 50 ఎకరాల్లో అధిక సాంద్రత పత్తి సాగు విధానం ద్వారా పత్తి పంటను సాగు చేయడం జరిగింది. ఎకరాకు రూ.4000 చొప్పున ఆ ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతుల వివరాలను కూడా జిల్లా అధికారులకు పంపించడం జరిగింది. ఇప్పటివరకు వారి డబ్బులు రాలేకపోవడం వాస్తవమే.

-వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి ఝరాసంగం

కరువు సాయం వెంటనే ఇవ్వాలి



యాసంగిలో రెండు ఎకరాల పొలంలో ధన్యం(కొత్తిమీర) పంటను సాగు చేశాను. మార్చ్ నెలలో మూడు రోజులపాటు కురిసిన అకాల వర్షానికి ధన్యం పూర్తిగా నేలరాలింది. భారీ మొత్తంలో వడగండ్లు పడడంతో ఇంకొంత పంట పొలంలోనే కుళ్ళి పోయింది. చివరిగా మిగిలిన కొద్ది పంట పూర్తిగా తడిసి నల్లవారిపోవడంతో మార్కెట్లో మూడు వేలకు క్వింటాలు చొప్పున అమ్మేశం. గత సంవత్సరం రూ.9600కు క్వింటాల్ ధర పలకగా, ఈ సంవత్సరం పూర్తిగా పాడైపోవడంతో పెట్టుబడులు సైతం చేతికి రాలేదు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాం.

-బత్తిని సంగమేశ్వర్, బర్దిపూర్ గ్రామం

గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 11న(ఆదివారం) ఉదయం10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు గ్రూప్ వన్ పరీక్ష జరుగుతున్నదన్నారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో 27 కేంద్రాలను ఏర్పాటు చేశామని.. 8654మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్టు తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి 10:15 నిమిషాల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. 10:15 గంటల తర్వాత ఎవరిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాగా పరీక్షల నిర్వహణకు లైజన్ అధికారులను నియమించడం జరిగిందని, వారు చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు పరీక్ష కేంద్రంలో ఉండి, సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అభ్యర్థులు తప్పని సరిగా బయోమెట్రిక్ హాజరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, రైటింగ్ పాడ్స్ అనుమతించరన్నారు. అభ్యర్థులను షూస్‌తో అనుమతించరన్నారు. పరీక్ష కేంద్రాలలోని అన్ని గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గ్రూప్ వన్ పరీక్ష సజావుగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఐఓ గోవిందరామ్, డీఈఓ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ నగేష్, డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డిఓ రవీందర్‌రెడ్డి, చీఫ్ సూపరింటెంట్స్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ సజావుగా జరగాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఈనెల 12 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 12 నుండి 20 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఇంటర్ సెకండ్ యర్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 10,634 మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 4,728 మంది విద్యార్థులు (మొత్తం 15,362 మంది) హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ విధించాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో గల ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా సూచించాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులతో ఒక ఏఎన్ఎం ను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఐఓ గోవిం దరామ్, డిఆర్ఓ నగేష్, డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, ఆర్డిఓ రవీందర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ కె.వి.కె పనితీరు బేష్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని కె.వి.కె పనితీరు భేష్‌గా ఉందని రాజేందర్ నగర్ సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ రమేష్ నాయక్ కొనియాడారు. డీడీఎస్ కె.వి.కె ఆధ్వర్యంలో ఎన్ఏఏఆర్ఎం (నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్) రాజేంద్రనగర్ సంస్థ నుంచి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ నాయక్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ లక్ష్మణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు శ్రీధర్ మరియు శేఖర్‌లు మంగళవారం కెవికెకి విచ్చేసి అక్కడే జరిగే పనులను పరిశీలించి వారి పనితీరును అభినందిం చారు. ఇంకా మెరుగుపరుచుకోవడానికి సలహా సూచనలు చేశారు. ఆ తర్వాత అల్గోల్ గ్రామ రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొని వ్యవసాయంలో వారు ఎదుర్కొంటున్న ఒడిదుడుకులు గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో కెవికెతో కలిసి ఎన్ఏఆర్ఎం సంస్థ నిధులతో వ్యవసాయంలో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపడతామని రమేష్ నాయక్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్గోలు సర్పంచి జ్యోతి మోహన్, కెవికె బృందం, మహిళా రైతులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏఓకి ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహించి, సైబర్ సెక్యూరిటీ వింగ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బదిలీపై వెళుతున్న ఆర్. అనిత ఏవోకి జిల్లా పోలీస్ కార్యాలయం సంగారెడ్డిలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్, డీపీఓ సిబ్బంది, ఏవోను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఉద్యోగి, ఉద్యోగ జీవితంలో ట్రాన్స్‌ఫర్ అనేది సహజమని.. గడిచిన మూడున్నర ఏండ్లుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, డీపీఓ సిబ్బంది సహకారంతో పీఆర్సీ, పోలీస్ రిక్రూట్మెంట్ ట్రాన్స్‌ఫర్ వంటివి సమర్థవంతంగా నిర్వహించిన ఏవోకి, మరియు డీపీఓ సిబ్బందిని అభినందించారు. బదిలీపై వెళ్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్‌లో కూడా ఇదేవిధంగా విధులు నిర్వహించి, అధికారుల మన్ననలు పొందాలని.. వారి సేవలను కొనియాడుతూ జ్ఞాపికను అందజేశారు. ఏవో ఆర్.అనిత మాట్లాడుతూ.. మూడేండ్లుగా ఇంత సమర్థవంతంగా విధులు నిర్వహించుటకు కారణం డీపీఓ సిబ్బందే అన్నారు. సిబ్బంది అందరు ఇదేవిధంగా విధులు నిర్వహించి సర్వీస్‌లో మంచి పదోన్నతులు పొందాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్ మహేష్ గౌడ్, డీపీఓ సూపరింటెండెంట్స్ అశోక్, వెంకటేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి



నవతెలంగాణ-జోగిపేట

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం జోగిపేట మున్సిఫ్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ హరి నారాయణ వర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ నారాయణ రెడ్డి, జహంగీర్ రెడ్డి, అల్లే శ్రీకాంత్, లింగమయ్య, షంషేర్ బేగ్, వెంకట కృష్ణ, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామారవి కిరణ్ గుప్తా అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని 14వ వార్డు రాజన్న పేటకు చెందిన అశోక్ అనారోగ్య బాధపడుతుండగా శస్త్ర చికిత్స చేయించారు. దీంతో ఆసుపత్రి ఖర్చులు అధికమై ఆర్థికంగా ఇబ్బందులు రావడంతో.. ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం కోసం స్థానిక నాయకుడు నామ రవి కిరణ్‌ను సంప్రదించారు. దీంతో ఆయన సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించగా రూ.60 మే మంజూరు అయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, బీఆర్ఎస్ 14వ వార్డ్ అధ్యక్షుడు నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా సమస్యల పరిష్కారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని.. సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు శ్రీ రామ్‌నగర్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ యూసఫ్‌తో కలిసి మంగళవారం ఉదయం ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా యూజీడీలు, మంచినీటి సరఫరా, తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. అతి త్వరలో సంభందిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అంగన్వాడీ ఉద్యోగుల జీపూజాత జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 21న సంగారెడ్డికి విచ్చేస్తున్న రాష్ట్ర జీపుజాతను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు అన్నారు. అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి మంగతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఐసిడిఎస్ రక్షణ కోసం అంగన్వాడీ ఉద్యోగులకు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని.. ఇతర పెండింగ్ సమస్యలోనూ పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదిలాబాద్‌లో జాత ప్రారంభం అవుతుంద న్నారు. సంగారెడ్డి జిల్లాకు జూన్ 21న వస్తుందని.. కాబట్టి అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లైనా అంగన్వాడి ఉద్యోగుల ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. పెరుగుతున్న ధరల కు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాల న్నారు. పని భారం తగ్గించాలని.. ఉద్యోగ భద్రత కల్పించా లనే పోరాటాల ఫలితంగా 2018లో పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. 2017 నుంచి అంగన్వాడి ఉద్యోగులకు చెల్లించడం లేదని.. ఆన్లైన్లో అనేక యాప్లు పెట్టి పని భారాన్ని పెంచుతున్నదన్నారు. పని భారం తగ్గించాలని.. కనీస వేతనం అమలు చేయాలని గ్రాటివిటీ ఇవ్వాలని.. ఇతర సమస్యల పరిష్కారం కోసం జరిగే జీపు జాతను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు శశికళ, నాయ కులు విజయలక్ష్మి, గౌరమ్మ, విజయ సునీత, లక్ష్మీ, శోభ, కవిత, ఇందిరా, అరుణ, శేకమ్మ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో నీలం మధు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న గాలి పోచమ్మ, ఊరడమ్మ, లింగమయ్య, నవగ్రహాలు, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల కార్యక్రమాలలో మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవానికి 1లక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడ ుతూ.. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమం ప్రత్యేకంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, శ్రీనివాస్, బిక్షపతి, మల్లేష్,శ్రీను, రాములు, మల్లేష్, గలయ్, యాదయ్య, నాగరాజు, హనుమంత్, సాయి, నవీన్, మహేష్, ఇల్లేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
బుధవారం 07 జూన్ 2023



కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. తూప్రాన్ మండలం వెంకటాయిపల్లి గ్రామానికి చెందిన పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్త భిక్షపతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రెండు లక్షల భీమా చెక్కును మృతుని కుమారుడు సాయికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే ప్రతి నాయకునికి, కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడు గుర్తిస్తుందని తెలిపారు. వారికి అండగా ఉండా ఆపదసమయంలో ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డి వెంకటేశ్‌యాదవ్, సత్యనారాయణగౌడ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాముల నిర్మాణం చరిత్రలో భాగం



నవతెలంగాణ-చిలిపిచేడ్

చెక్ డ్యాముల నిర్మాణం చరిత్రలో ఓ భాగంగా మిగిలిపోయిందని చిలిపిచేడ్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్కానీ వీరస్వామి అన్నారు. మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ప్రత్యేక కృషితో చిలిపిచెడ్ మండలంలోని అజ్జమర్రి, ఫైజాబాద్, చండూర్, చిట్కుల్ మంజీరా నదిపై కోట్ల రూపాయల వ్యయంతో చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీంతో వందల ఎకరాల బీడు భూములు సాగు భూములుగా మారాయని, దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఇటీవల అజ్జ మర్రి మంజీరా నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఊరురూరా చెరువుల పండుగ కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మల్కాని వీరస్వామి కోరారు.

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని యువకుని మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. మంగళవారం మాసాయిపేట మండల పరిసరాల్లో బంగారమ్మ దేవాలయం వద్ద పూజారులుగా పనిచేస్తున్న లక్ష్మణ్ కుమారుడు తలారి సాయికుమార్ (23) రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడి తండ్రి లక్ష్మణ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బంగారమ్మ దేవాలయం పరిసరాల ప్రాంతంలో రైలు పట్టాలకు అవతలి వైపు తమ పొలం ఉంది. సాయికుమార్ సోమవారం రాత్రి పొలం వద్దకు వెళ్లడానికి రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. కామారెడ్డి రైల్వే పోలీసులకు సమాచారం అందించగా రైల్వే శాఖ కామారెడ్డి ఎస్ఐ తావు నాయక్ కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గొల్ల సంఘానికి ప్రొసిడింగ్ పత్రాలను అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గొల్ల కుర్మ కులస్తులకు మంగళవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, స్వగృహంలో గొల్లకుర్మ సంఘానికి రూ.5 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సిద్ధ దుర్గయ్య, ఉపాధ్యక్షులు ఏల్లం యాదవ్, చల్మెడ ఎంపిటిసి బాల్‌రెడ్డి, పంగరాజు, గొల్ల కుర్మస్తులు మల్లేశం యాదవ్, దుబ్బయ్య, నారాయణ, స్వామి, దుబ్బయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల నియామకం



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలోని గరిగేపొట్టి మైసమ్మ దేవాలయంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల నియామకం జరిగింది. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం నార్సింగి ఎంపీపీ చందం సబితా రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబుల అధ్యక్షతన పార్టీ గ్రామ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నార్సింగి గ్రామ మైనారిటీ అధ్యక్షునిగా ఎండి జమీర్ ఖురేషిని నియమించగా, గ్రామ ఎ.స్సీ కమిటీ అధ్యక్షునిగా రోమాల రాజు, బీ.సీ కమిటీ అధ్యక్షునిగా చుంచు గణేష్, రైతు కమిటీ అధ్యక్షునిగా బోండ్ల శ్రీనివాస్, గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా తూముల సుకన్య, యూత్ కమిటీ అధ్యక్షునిగా సుధీర్ గౌడ్‌ను నియమించారు. అదేవిధంగా వివిధ బూతు కమిటీలను కూడా నియమించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సబితా, బాబు, విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపతిరావు, ఎంపీటీసీ సత్యనారాయణలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నూతనంగా నియమించిన కమిటీలను అభినందించారు. గ్రామ కమిటీలు సమన్వయంతో గ్రామంలో పార్టీని పటిష్ట పరచాలన్నారు. గత ఉప ఎన్నికలలో పార్టీ ఓటు శాతం తగ్గిందని, ప్రభుత్వం దాదాపు 100 వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలు, నాయకులు ఒక కుటుంబంగా కలిసిమెలిసి పని చేయాలని, దుబ్బాక గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని నార్సింగి నుంచి పార్టీకి భారీ మెజారిటీ తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, మండల, గ్రామ అధ్యక్షుడితో పాటు ఎంపీటీసీ సత్యనారాయణ, రైతు బంధు అధ్యక్షుడు లింగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ తౌర్యా నాయక్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఎం.ఏ ఖాదర్, రబ్బాని, వార్డు మెంబర్లు ఫరీద్, జీవన్, జమీర్, సీనియర్ నాయకులు శ్రీపతిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు కాదు బీఆర్ఎస్ ప్రచార ఉత్సవాలు

బీజేపీ మండల నాయకుడు మల్కనీ నగేష్



నవతెలంగాణ-చిలిపిచేడ్

ఒక వైపు రైతులు వడ్లు పోక అరిగోస పడుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రచారం మొదలు పెట్టిందని మండల బీజేపీ నాయకులు మల్కనీ నగేష్, శ్రీకాంత్ గౌడ్‌లు అన్నారు. ఇందుకు అధికారులను సైతం ఉపయోగించుకుంటూ ప్రచారం చేస్తుండడం సిగ్గుచేటన్నారు. అధికారులకు ప్రజల సొమ్ముతో జీతాలు వస్తున్నాయా లేక బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుంచి జీతాలు వస్తున్నాయా అంటూ ప్రశ్నించారు. గంగారాం గేటు వద్ద నుంచి గంగారాం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజబాద్ గ్రామాల మీదుగా ఫైజబాద్ గేటు వరకు గతంలో బిటి రోడ్డు శాంక్షన్ చేసి ఇప్పటి వరకు కూడా టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కాకపోవడం సిగ్గుచేటన్నారు. కమిషన్‌ల కోసం ఇబ్బందులు పెట్టడం వల్లే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని వారు మండిపడ్డారు. అజ్జమర్రి చెక్ డ్యామ్‌ను ప్రారంభించడానికి మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మదన్ రెడ్డి లు వస్తున్నారని నామమాత్రంగా మొరం పోసి గుంతలు పూడ్చడం విడ్డూరంగా ఉందన్నారు. అలా మొరం పోయడం వల్ల రేపు ఒక్క వాన చినుకు పడ్డ కూడా వడ్ల లారీలు కూడా పోనీ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఏ ఒక్క వర్గానికి న్యాయం చేశారని దశబ్ది ఉత్సవాలు జరుపుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనకుండా ఉత్సవాలు చేస్తే రైతులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించ,,ఆరు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ, ఉపాధ్యక్షులు శ్రీను, వెంకటేశం, జెనరల్ సెక్రటరీలు శ్రీకాంత్, సంతోష్, బీజెవైయమ్ మండల అధ్యక్షుడు సత్యం బుత్ అధ్యక్షుడు నీరుడి యాదగిరి అశోక్ మహేష్ సోమ శంఖర్ మల్లకయ్య బాద్రీ రంజిత్ బండపోతుగల్ బుత్. అధ్యక్షుడు క్రిష్ణ రమ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామనికి చెందిన పెద్దపూత బాబు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని బీఆర్‌యస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వారి కుటుంబానికి స్థానిక సర్పంచ్ దోశల బాల్ నర్సు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

పోతన్ పల్లిలో..



చేగుంట మండలం పోతన్ పల్లి గ్రామనికి చెందిన వడ్ల నర్సవ్వ ఇటీవల మృతి చెందారు. మంగళవారం విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మరణించిన వారి కుటుంబ సభ్యులకు క్వింటల్ బియ్యం, సరుకులు నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చేగుంట మండల అధ్యక్షులు పెంటారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాంరెడ్డి, రావిపల్లి శ్రీధర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి మోహినొద్దిన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని శ్రీకాంత్, పలువురు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణాలో పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద పీట

- సులభతరంగా పరిశ్రమల ఏర్పాటు
- దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా 15 రోజుల్లోనే అనుమతులు
- పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు
- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పరిశ్రమల ఏర్పాటును టీఎస్ఐపాస్ ద్వార దరఖాస్తు చేసుకున్న పదిహేను రోజుల్లోనే అనుమతులను ఇచ్చి ప్రోత్సహిస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద పీట వేస్తున్నట్టు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలను మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులోగల సనోఫి పరిశ్రమలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందు వ్యవసాయంపై, ఆ తర్వాత నిరుద్యోగ నిర్మూలనపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలిపారు. పరిశ్రమలు ఏర్పడితేనే రాష్ట్రంలో నిరుపద్యోగ నిర్మూలన జరుగుతందన్నారు. దాంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాది దొరుకుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంకల్పించారని తెలిపారు. తెలంగాణ సాధనకంటే ముందున్న ప్రభుత్వాలలో పరిశ్రమలకు మూడు రోజులు పవర్ హాలీడేలు, కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిలో పరిశ్రమలు మూతపడేవన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల కాలంలో పరిశ్రమలకు నిరంతరాయంగా నాణ్యతతోకూడిన విద్యుత్‌ను అందిస్తుందని తెలిపారు. గతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే సంవత్సరాల తరబడి అనుమతుల కోసం చూడాల్సి వచ్చేదని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ టీఎస్ఐపాస్ ద్వార దరఖాస్తు చేసుకున్న పదిహేను రోజుల్లోనే అనుమతులు ఇస్తుందన్నారు. ఒకవేళ ఆలస్యమైతే సంబందిత అధికారులపై చర్యలు తీసుకునే విధంగా చట్టాలను పటిష్టం చేసినట్టు తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని దాంతో పారిశ్రామికులు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నట్టు తెలిపారు.

నర్సాపూర్ వైపు కూడా దృష్టి పెట్టండి

ముఖ్యమంత్రి కేవలం గజ్వేల్‌కే పరిమితం కాదని రాష్ట్రం మొత్తానికి ముఖ్యమంత్రి అని గెలిచిన తరువాత అన్ని నియోజక వర్గాలలో అభివృద్ధిని చేపట్టాలని గజ్వేల్‌నే కాకుండా నర్సాపూర్ వైపు కూడా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కలెక్టర్ రాజర్షిషాకు సూచించారు. మండలంలో జరిగిన పారిశ్రామిక ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌రెడ్డి తన నియోజకవర్గంలో కూడా భూసేకరణ చేసి పరిశ్రమల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేవలం గజ్వేల్ నియోజక వర్గం బాగుంటే చాలదని మిగతా నియోజక వర్గాలు కూడా అభివృద్ధి చెందాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం పూర్తి అటవీ ప్రాంతమని అందులో మాసాయిపేట, శివ్వంపేట మండలాల్లో ప్రభుత్వ భూములున్నాయన్నారు. అందులో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా



ఉంటాయని తెలిపారు. ఇప్పటికే పోతారంలో భూసేకరణ చేస్తున్నారన్నారు. అలాగే ఈ మండలాల్లో పరిశ్రమల ఏర్పాటు కు కృషి చేయాలన్నారు. పరిశ్రమలు ఏర్పడితే నిరుద్యోగులకు ఉపాది దొరుకుతుందన్నారు. దాంతో పాటు పరిశ్రమల సీఎస్ఆర్ నిధుల నుంచి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, రమేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, దేవెందర్‌రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, శివ్వంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి, ఆర్డీవో శ్యాంప్రకాష్, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పరిశ్రమల శాఖ మేనేజర్ మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, మైనింగ్ శాఖ ఏడీ జయరాజ్‌లతో పాటు అధిక సంఖ్యలో మండలంలోని పరిశ్రమల యజమానులు, జనరల్ మేనేజర్‌లు పార్టీ నాయకులు సర్పంచ్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

8న ఊరూరా చెరువుల పండగ





నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8వ తేదీన ఊరూరా చెరువుల పండగను ప్రతి గ్రామంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నార్సింగి మండల కేంద్రంలో ఎంపీపీ చిందం సబిత రవీందర్ అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ సతీష్, నార్సింగి ఎస్ఐలు పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ ఈఓలు, ఐకేపీ, నీటిపారుదల, విద్యుత్ శాఖలతో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తేది సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటలకు ముగించాలని అన్నారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు, నాయకులు, డప్పులతో బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా ఊరి చెరువు వద్దకు చేరుకోవాలని, పూజలను నిర్వహించాలని, తదనంతరం భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. మండలంలో నిర్వహించిన రైతు దినోత్సవం అందరి సహకారంతో పెద్ద ఎత్తున విజయవంతం అయ్యిందని, అలాగే అన్ని శాఖల వారు సమన్వయంతో చెరువుల పండుగను కూడా విజయవంతం చేయాలని కోరారు. ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా రాష్ట్రంలో ఇరిగేషన్‌లో వచ్చిన ప్రగతి, తద్వారా పెరిగిన పంటల ఉత్పత్తి వివరాలు, మత్స్య సంపద, భూగర్భ జలాల పెరుగుదల, తదితర వివరాలను ప్రజలను తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి కరపత్రాలు చేరేలా చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎం.పీ.పీ సబిత రవీందర్‌తో పాటు తహసిల్దార్ సత్యనారాయణ, ఎం.పీ.ఓ సతీష్, నార్సింగి ఎస్.ఐ నర్సింలు, నార్సింగి గ్రామ సర్పంచ్ ఏర్రం అశోక్ గుప్తా, జప్తి శివునూర్ సర్పంచ్ ఎండి షర్ఫుద్దీన్, ఎంపీటీసీ సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇలియాస్ పాషా, విద్యుత్ ఏ.ఈ సిహెచ్ స్వామి, నీటిపారుదల శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ కె లచ్చయ్య, వివిధ గ్రామపంచాయతీ ఈ.ఓలు ఐకెపి ఎ.పి.ఎం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8న ఊరురా చెరువుల పండుగ నిర్వహిస్తున్న సందర్భంగా. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని రాయరావు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. స్టేజి ఏర్పాట్లు బతుకమ్మ ఆట ఆడే స్థలం కట్ట మైసమ్మ గంగాదేవికి పూజ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు



తీసుకోవాలన్నారు. అంతేగాక చెరువు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారు. మత్స్య సహకార శాఖ జిల్లా అధికారుల ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా రాయ రావు చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేయుటకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఐ రాజకుమార్, ఇరిగేషన్ ఏఈ మణిభూషణ్, మున్సిపల్ ఏఈ కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్ సరిత ఆంజనేయులు, ఇస్రాత్ సిద్దికి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు నాగభూషణం ,పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల స్పెషల్ అధికారి సాయిబాబా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 8న జరిగే చెరువుల పండుగ ఉత్సవాలను సంస్కృతిక కార్యక్రమాలు మత్స్యకారులు గ్రామ ప్రజలు డబ్బు చప్పులతో మధ్య ఊరేగింపుగా చెరువుల వద్దకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆయా గ్రామాల సర్పంచులకు, కార్యదర్శులకు సలహా సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రాజేందర్, డిప్యూటీ తహసిల్దార్ మహేందర్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఏవో సతీష్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ఇరిగేషన్ డిఈ శ్రీధర్, ఏఈ సంతోషి, ఆర్ఐ గంగాధర్ గౌడ్, సర్పంచులు అమర సేనా రెడ్డి, నరసింహారెడ్డి, తమన్న గారి కృష్ణవేణి, లద్దా ప్రీతి, ఏపిఎం వెంకటస్వామి, సీసీ స్వరూప, గ్రామ కార్యదర్శులు, ఏఈఓలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీ





నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకత గురించి తెలియజేస్తూ మంగళవారం గ్రామంలో ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం తొలిమెట్టు, తరగతి గ్రంధాలయం వంటి వాటిని అమలు పరుస్తూ వెనకబడ్డ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును బాగుచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లల్ని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎన్నెల్లి నిర్మల సత్యం, ఉప సర్పంచ్ ఉపాధ్యాయురాలు సుమలత, చైర్మన్ సురేష్, అంగన్వాడి కార్యకర్త మమత , వి.ఆర్.ఏ స్వామి, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండలకేంద్రంలో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులచే ప్రవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఈ నెల 9 తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిచనున్నామన్నారు. ప్రవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాల మిన్న అనే విధంగా పిల్లలకు ఉచిత పుస్తకాలు, స్కూల్ డ్రెస్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కూడా ఉందన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ, బాల్ లక్ష్మి, వినోద్, గ్రామ కార్యదర్శి నర్సింలు, ఏఈఓ కావేరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఆరుగురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన నాలుగు లక్షల యాభైవేల రూపాయల చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎవరైనా కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని ఇబ్బందులు పడుతున్న వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని వెంటనే మంజూరు చేయిస్తామని తెలిపారు. గతంలో సీఎంఆర్ఎఫ్ పొందాలంటే ఎన్నో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు అండగా ఉంటూ దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేసి ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్‌ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పొట్టొల్ల వెంకట్‌గౌడ్, సర్పంచ్‌లు నాగభూషణం, నర్సయ్య, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, మహెందర్‌గౌడ్, రతన్‌లాల్, బండి నరెందర్‌గౌడ్, సాయిరాంగౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించేంత వరకు వెనక్కి తగ్గం

- గంగుల కమలాకర్ బెదిరింపులకు భయపడేది లేదు
- రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు నిజాంపురం ప్రభాకర్ గుప్తా
- కొల్చారం తహశీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ- కొల్చారం

రేషన్ డీలర్లు న్యాయమైన డిమాండ్లపై సమ్మె చేస్తుంటే సమ్మె విరమించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ రేషన్ డీలర్లను బెదిరింపులకు గురిచేస్తున్నాడని, ఆయన బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు నిజాంపురం ప్రభాకర్ గుప్తా తెలిపారు. మంగళవారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తమ న్యాయమైన 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును తహశీల్దార్ చంద్రశేఖర రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మెలో ఉన్న రేషన్ డీలర్లకు టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి పుర్రె ప్రభాకర్ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు నిజాంపురం ప్రభాకర్ గుప్తా విలేకరులతో మాట్లాడారు. రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, న్యాయమైన 21 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నెలకు రూ.30 వేల గౌరవ వేతనం,



కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు, రేషన్ బియ్యంలో ప్రతి నెల కోటాలో వస్తున్న తరుగును ప్రభుత్వమే భరించాలన్నారు. అదేవిధంగా రూ.10 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల దగ్గర వే బ్రిడ్జిలు ఏర్పాటు చేసి రేషన్ డీలర్ల థంబ్ ద్వారా సరుకులు షాపులకు దిగుమతి చేయించాలన్నారు. దిగుమతి హమాలీల ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, శాశ్వత ఆథరైజేషన్ లైసెన్స్‌లు రేషన్ డీలర్లకు ఇవ్వాలన్నారు. మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు బొజ్జ వెంకటరమణ, సాయిని సిద్దిరాములు, ఎగొండ, దుర్గయ్య, సంతోష్, శ్రీనివాస్, బాల్ రాజ్, రామచంద్ర రెడ్డి, శంకర్, పాప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వాసురెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మంగళవారం సొంత నివాసంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలతో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండి శ్రీను, ఆగం, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, అంజనేయులు, మాసాపేట శ్రీను, బాల్ రెడ్డి, ఫకీర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్



నవ తెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ అన్నారు. మంగళవారం మట్టి అక్రమ తరలింపును ఆపాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని నర్సాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాంతంలో ఉన్న చెరువులు, కుంటల నుంచి కొందరు అక్రమంగా మట్టిని తీసి ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకుంటున్నారన్నారు. కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని, మట్టి అక్రమ తరలింపును ఆపాలని తహసీల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ , నాయకులు ఆంజనేయులు గౌడ్‌లు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో యాదగిరిరెడ్డి తెలిపారు. మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక రైతు వేదికలో నిర్వహించనున్నట్టు మండలంలోని ఎంపీటీసిలు, సర్పంచ్‌లు హజరుకావాలని తెలిపారు. అలాగే మండలంలోని వివిధ శాఖ అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికలతో ఉదయం 10.30 గంటలకు సకాలంలో హజరుకావాలని ఎంపీడీవో యాదగిరిరెడ్డి పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధం



నవతెలంగాణ-తొగుట

పొలంలో గడ్డి తగలబెడుతుండగా ప్రమాద వశాత్తు గడ్డి వాము దగ్ధమైన సంఘటన మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం ఎల్లారెడ్డిపేట శివారులో నక్క ఎల్లం తుక్కాపూర్ గ్రామానికి సంబంధించిన రైతు సొంత పొలంలో గడ్డి తగుల బెడుతుండగా పక్కనే ఉన్న 5 ట్రాక్టర్ల గడ్డి వాము తగులబడింది. రైతులు పొలం లో గడ్డి తగులబెడుతున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. అధికంగా గాలి రావడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు.

గోనె సంచుల కోసం రైతుల రాస్తారోకో



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం అమ్మదిపూర్ చౌరస్తా వద్ద రైతులు గోనెసంచుల కోసం రాస్తారోకో చేశారు. మంగళవారం గజ్వేల్ మండలం అమ్మదిపూర్ గ్రామానికి చెందిన రైతులు గజ్వేల్ నుండి సిద్దిపేటకు వెళ్లే రోడ్డుపై బైఠాయించారు. రోడ్డుపై అడ్డంగా పండుకున్నారు. ఎర్రటి ఎండలో రైతులు ఆందోళన చేశారు. వెంటనే గోన సంచులు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకో మూలంగా రాకపోకలకు అంతరాయం కలిగింది. రైతులకు వెంటనే గోనె సంచులు తీసుకురావాలని రైతుల డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఐకెపి ఎపిఎం యాదగిరి రైతుల రాస్తారోకో వద్దకు చేరుకొని వెంటనే గోనె సంచులు సమకూర్చుతామని చెప్పడంతో రాస్తారోకో విరమించుకున్నారు.

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- ధనార్జనే లక్ష్యంగా.. దర్జాగా మట్టి తవ్వకాలు
- జోగుతున్న అధికార యంత్రాంగం

నవతెలంగాణ-వర్గల్

కొద్ది రోజులుగా వర్గల్ మండల వ్యాప్తంగా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. మండలంలోని సీతారాంపల్లి, వర్గల్ గ్రామ శివార్లలో అధికంగా మట్టి తవ్వకాలు సాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దర్జాగా మట్టి తవ్వకాలు చేస్తున్నా అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ములుగు మండలం, వర్గల్ మండలానికి చెందిన కొందరు కుమ్మక్కై రాత్రికి రాత్రే జేసీబీల సహాయంతో మట్టిని తవ్వి తరలిస్తున్నారు. వారం రోజుల క్రితం మండలంలోని సీతారాం పల్లి గ్రామ శివారులోని నక్కెంకుంట, ఎల్లికుంట, జాన్గమంద కుంటలలో రాత్రి సమయాల్లో మట్టిని తరలించారు. చెరువులో నుండి రాత్రి సమయాల్లో మట్టిని తరలిస్తుండగా గ్రామ యువకులు అడ్డుకున్నారు. వర్గల్, ములుగు, మండలాలు హైదరాబాద్‌కి దగ్గరగా ఉండడంతో స్థిరాస్తి వ్యాపారులతో బేరం కుదుర్చుకుని మట్టిని తరలిస్తూ కోట్ల రూపాయల దందా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మట్టి తరలింపును అడ్డుకుంటున్న గ్రామస్తులను మభ్యపెట్టేందుకు గ్రామాల్లోని కుల దేవతల, ఆలయాలకు డబ్బులు ఇస్తామంటూ వారి నోళ్లు మూయిస్తున్నారు. దొంగతనంగా మట్టిని తరలించి దేవుడి పేరు చెబుతూ సామాన్య ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.






అనుమతులు శూన్యం

చెరువుల్లో మట్టి తవ్వకాలు జరపాలంటే సంబంధిత జలవనరుల శాఖ నుంచి అనుమతి పొందాలి. కొద్ది రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వారి జేబులు నింపుకుంటున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. అధికారులు మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

మండలంలోని మట్టి తవ్వకాల గురించి ఎలాంటి సమాచారం మా దృష్టికి రాలేదు. మట్టి తవ్వకాలకు ఎవ్వరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. చెరువుల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- పాండు, జలవనరుల శాఖ అధికారి వర్గల్

యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

యువత క్రీడల్లో రాణించాలని దుబ్బాక సీఐ కృష్ణ, సిద్దిపేట జిల్లా రన్నింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాపురెడ్డి అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆ భాగ్యాన్ని అందరు పొందాలంటే రన్నింగ్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 5కే రన్ నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో 5కే రన్ లో చిన్న పెద్ద అని తేడా లేకుండా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సాయిలు పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వ్యాయామం ఎంతగానో దోహదపడుతుందన్నారు. యువకులు ప్రతిరోజు ఉదయం వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉండవచ్చు అన్నారు. ప్రతిరోజు రన్నింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం తోపాటు ఎక్కడైనా క్రీడా పోటీలు జరిగితే ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించడం హర్షణీయమన్నారు. పరుగు పందెంలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రజా ప్రతినిధులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీధర్ గౌడ్, మహేందర్, బిఆర్ఎస్ నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.

ఊర చెరువుల పండుగకు విరాళం



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మర్కుక్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 8న నిర్వహిస్తున్న ఊర చెరువుల పండుగలకు ఒక్కో గ్రామ పంచాయతీకి సర్పంచుల అభ్యర్థన మేరకు రూ.20 వేల చొప్పున విరాళం అందజేయనున్నట్లు మాజీ జడ్పిటిసి సింగం సత్తయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్ లో ఓ వ్యవసాయ క్షేత్రంలో సర్పంచులు సమావేశం ఏర్పాటు చేసుకొని మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య ను ఊర చెరువుల పండుగలకు సహకరించాలని కోరగా సర్పంచుల కోరిక మేరకు ప్రభుత్వం ఇచ్చే నిధులకు అదనంగా తన వంతు సహాయంగా ప్రతి గ్రామ పంచాయతీకి రూ.20 వేల చొప్పున విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచులు ఫోరం ఆధ్వర్యంలో సింగం సత్తయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్, సర్పంచులు మర్కుక్ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, అశోక్, ప్రసాద్, నర్సింలు,భాగ్య బిక్షపతి, లక్ష్మ రాములుగౌడ్, మంజుల శ్రీరాములు, మాధవి రాజిరెడ్డి, అరుణ నర్సింలు, ప్రసన్నసుధాకర్ రెడ్డి, స్వరూప మల్లేశం, పుట్ట మంజుల నర్సింలు, తదితరులున్నారు.

పాఠ్యపుస్తకాలు స్కూల్ పాయింట్‌కే పంపాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కనకయ్య



నవతెలంగాణ-నంగునూరు

పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు సకాలంలో పాఠశాలలకే పంపాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నంగునూరు మండలంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టుకు రెండు నోటు పుస్తకాలు ఇవ్వాలని, సకాలంలో స్కూల్ యూనిఫామ్ అందజేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం అందించాలని, అవసరమైన చోట విద్యా వాలంటరీలను నియమించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను శుభ్రపరచడానికి స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు బడిబాటలో భాగంగా నంగునూరు మండలం వెంకటాపురం గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. యాదగిరి. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసింహారెడ్డి, ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఆనంద రెడ్డి, గణేష్, నరేందర్, మన్మోహన్ రెడ్డి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు

- దళిత బహుజన ఉద్యమ జిల్లా నాయకులు చందా రాజు



నవతెలంగాణ-తొగుట

ప్రైవేటు వద్దని, ప్రభుత్వ బడులే ముద్దని దళిత బహుజన ఉద్యమ జిల్లా నాయకులు చందా రాజు అన్నారు. మంగళవారం మండలం లోని చందాపూర్ గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులతో చందా రాజు కలిసి పర్యటించారు. ప్రైవేట్ స్కూళ్లు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అనే నినా దంతో ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చందపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్య క్రమంలో భాగంగా పాఠశాలలో అనేకవసతులు కల్పించారని, విద్యార్థులందరికీ డ్యూయల్ డెస్క్ లు,గ్రీన్ చాక్ బోర్డులు,రెండు జతల యూనిఫా మ్స్,త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల దరికీ ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే విద్యార్థులకు పౌష్టికాహారం, రాగిజావా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో ప్రైవేటు స్కూళ్ల కు మించిన బోధన అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో సంవత్సరానికి యాభై నుంచి అరవై వేలు ఖర్చు పెట్టే కన్నా, రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ స్కూల్లో ఒకట వ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలవి చీకటి ఒప్పందాలు

- కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మిరు దొడ్డి

బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇరు పార్టీల నాయకులు చేసిన అభివృద్ధి పనులు ఏమి లేదని ఆరోపించారు. మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ పాదయాత్ర నిర్వహించారు. ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం పట్ల తీవ్ర వివక్ష చూపడం జరుగుతుందన్నారు. సిద్దిపేట గజ్వేల్ నియోజకవర్గం జరిగిన అభివృద్ధి దుబ్బాక నియోజకవర్గం లో జరగకపోవడంపై ఆయన ఆస్థాన వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఎమ్మెల్యే రఘునందన్ రావు మాటలు ప్రజలు విశ్వసించవద్దన్నారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపిస్తే పేద ప్రజలకు 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ ను అందిస్తామని వెల్లడించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు పంట నష్టం వాటిలితే పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నదాతలకు తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు ఉద్యోగ క్యాలెండర్ను ఏర్పాటు చేస్తామని అన్నారు.

యువకులకు వ్యాయామమే ముఖ్యం



నవతెలంగాణ-జగదేవపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాలలో భాగంగా మండల పరిధిలోని మునిగడప గ్రామంలో ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ తన సొంత ఖర్చులతో మంగళవారం 3 కె రన్ నిర్వహించారు. ఈ 3 కె రన్ ను రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎస్ ఐ కృష్ణమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువకులు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.ప్రతి రోజు యోగ రన్నింగ్, వాకింగ్, ధ్యానంచేయాలని సూచించారు. ఎస్ ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని యువత లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్నీ వెలికితీసి వారిని జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో వెళ్ళడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం పరుగు పందెంలో పాల్గొన్న వారికి ఎంపీటీసీ కిరణ్ గౌడ్ తన సొంత ఖర్చులతో టీ షర్ట్ లు అందించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. 3 కె రన్ నిర్వహించిన ఎంపీటీసీ కిరణ్ గౌడ్ ను ప్రతాప్ రెడ్డి అభినందించారు. గెలుపొందిన మొదటి విజేత కు రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి తన సొంతంగా రూ.5 వేలు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులకు ఫీల్డ్ అసిస్టెంట్ బాబు ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు బాలక్ష్మి ఐలయ్య, భిక్షపతి, రాజేశ్వరి రవి,ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా, పిఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, జగదేవపూర్ గ్రామ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనువాస్,ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం,యువకులు నర్సింలు,కళ్యాణ్,రవి,పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మండల బి జె వై ఎం ఉపాధ్యక్షులు బిమారి గణేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం హుజురాబాద్‌లోని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను తన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుతున్నారు అన్నారు. జగదేవపూర్ మండలం లో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేయాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెవైయం అధ్యక్షులు శ్రీధర్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి యాదగిరి, సీనియర్ నాయకులు అశోక్, తదితరులు ఉన్నారు.

వడ్ల కొనుగోలు చేయడం లేదని రోడ్డెక్కిన రైతులు



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మర్కుక్‌లో నెల రోజులు గడిచినా వడ్లు కొనడంలేదని రైతులు మంగళవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గన్నీ బ్యాగులు అందజేయడం లేదని, నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్నవారికి గన్నీ బ్యాగులు అందజేసి వడ్లను కొనుగోలు చేస్తున్నారని. ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే గన్నీ బ్యాగులు లేవు లారీలు రావడం లేదని మాట దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుకాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నామన్నారు. వర్షాలు పడడంతో ధాన్యం తడిసి ముద్ద అవుతుందని మళ్లీ ఆరబెట్టేందుకు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. సంఘటనా స్థలానికి మర్కుక్ వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి మర్కుక్ ఎస్ఐ హరీష్ చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. గన్నీ బ్యాగులను అందజేసి లారీల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దీనితో రైతులు నిరసన విరమించారు. రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి బిజెపి మండల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామ రైతులు తదితరులున్నారు.

కార్యకర్తల్లో జోష్ నింపుతున్న దశాబ్ది ఉత్సవాలు




నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం రెండుసార్లు అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని దశాబ్దంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఈ నెల 22 నుండి చేపట్టిన దశాబ్ది ఉత్సవాలు బీఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్ నింపుతోంది. అధికార పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ అందరూ కలిసిపోతున్నారు. మొదటి రోజు రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గజ్వేల్ పట్టణంలో పార్టీ కార్యకర్తల్లో మరింత జోష్ నింపారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నందున స్థానికంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ , జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, తెలంగాణ ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. దశాబ్ది ఉత్సవాలు నియోజకవర్గంలో గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, తూప్రాన్, మనోరా బాద్, కుక్కునూరు పల్లి, కొండపాక. మర్కుక్ , గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, తూప్రాన్ మున్సిపాలిటీలో ఘనంగా మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, రాఘవేంద్ర గౌడ్, తో పాటు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వీరంతా ముందుండి నడిపిస్తున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో బూత్ స్థాయి కార్యకర్తల నుండి నియోజకవర్గస్థాయి కార్యకర్తలను నాయకులు ఏకతాటిపైకి తెచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొదటిరోజు రాష్ట్ర ఆవిర్భం రోజు ఘనంగా నిర్వహించారు. మంత్రి హరీష్ రావు పాల్గొనడం కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి నాయకత్వంలో 60 మందికి దివ్యాంగులకు వాహనాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఎన్నికలు మరో నాలుగు నెలలు మాత్రమే ఉన్నందున ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ పోటీ చేసే అవకాశం ఉందని ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఉత్సవాల్లో చర్చ జరుగుతుంది. ఇంటింటికి వెళ్తూ కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ కార్యకర్తలతో పాటు పార్టీ అభిమానులను దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వామ్యం చేస్తున్నారు.

ఒక బ్యాలెట్ మినహా...



దశాబ్ది ఉత్సవాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా ఉండి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో ఒక బ్యాలెట్ మాత్రం కనిపించడం లేదు. ఆ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రాష్ట్ర , జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు దశాబ్ది ఉత్సవాలతో ప్రజలకు మరింతగా దగ్గరవుతున్నారు. బ్యాలెట్ పట్టుకొని ఓటు వెయ్యమని చెప్పకపోయినా 2023 లో జరిగే సాధారణ అసెంబ్లీతో తిరిగి బీఆర్ఎస్ ను అధికారంలో తీసుకురావాలని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమాలు ప్రజాప్రతినిధులు నిర్వహిస్తున్నారు.

వంటేరు హల్చల్

దశాబ్ది ఉత్సవాల్లో గజ్వేల్ నియోజకవర్గంలో చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి తనదైన శైలిలో పార్టీ కార్యకర్తలను నాయకులు ప్రజలు ఆకట్టుకుంటున్నారు. ప్రతి కార్యక్రమాలు విజయవంతం అవడంతో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు దృష్టిలో పెడుతున్నారు.

కంటి వెలుగు అద్భుతం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వం, మంత్రి హరీష్ రావు సారధ్యంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు పొందిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కి, జిల్లా మంత్రి హరీష్ రావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంగా మల్లేశం , గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, స్థానిక సర్పంచ్ తూం శేఖర్, గ్రామస్తులు డాక్టర్లు తదితరులున్నారు.

ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మద్దూరు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత ప్రజాప్రతినిధులదని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అంతకుముందు వివిధ శాఖలపై అధికారులు తమ తమ నివేదికలను సమావేశంలో ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, మద్దూరు దూల్మిట్ట తహసిల్దార్ లు భూపతి, గోపాల్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు గుజ్జుల సమ్మయ్య, నందన బోయిన నర్సింలు, బొప్ప కనకమ్మ ,చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, నమ్ముకు, సర్పంచులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుదర్శన్, కనకయ్య, అంజయ్య, అధికారులు పాల్గొన్నారు.

8న ఊరూరా చెరువుల పండగ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ నెల 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం చేపడుతున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంగునూరు మండలంలోని 24 గ్రామాల్లో గుర్తించిన 24 చెరువు పరివాహక ప్రాంతాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా చెరువు పండుగ నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని చెరువు ప్రాంతానికి మండల స్థాయి అధికారిని కేటాయించినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులను కలుపుకొని విజయవంతం చేయాలని కోరారు.

దశాబ్ది ఉత్సవాలు అద్భుతం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలు అద్భుతంగా జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలన విజయవంతంగా కొనసాగిస్తూ దశాబ్దంలోకి అడుగుపెడుతున్నామన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి ప్రజా సంక్షేమం ప్రజలకు వివరిస్తున్నమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో దశాబ్ది ఉత్సవాలు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఉత్సవాలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నమన్నారు. అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయి ప్రజాప్రతినిధులు దశాబ్దాలు ఉత్సవాలు పాల్గొని విజయవంతం చేస్తున్నారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కి ఈ ఉత్సవాలు మరింత రెట్టింపు ఉత్సాహం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలి

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట జిల్లాలో నంగునూరు మండలం ఆయిల్‌పామ్ సాగులో ముందంజలో ఉన్నామని, అదే స్ఫూర్తితో ఈ ఖరీఫ్ లో మరింత ఎక్కువగా సాగు చేయాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సూచించారు. మంగళవారం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ పంటలకు రోబో స్ప్రే పంపు డెమోను పరిశీలించారు. రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటి రైతు ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సోసైటి చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్,రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి లతో కలిసి పరిశీలించి మాట్లాడారు.ఏడాది పాటు ఫామ్ సాథీ ప్రతినిధులే వ్యవసాయ క్షేత్రాన్ని దత్తత తీసుకుని కలుపు మొక్కలు తీసివేస్తారని తెలిపారు. రిమోట్ కంట్రోలర్ ద్వారా ఈ యంత్రం పనిచేస్తుందన్నారు.25మంది కూలీలు చేసే పనులు ఈ యంత్రం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఎంపీటీసీ బెదురు తిరుపతి, మండల వ్యవసాయ అధికారి గీత, ఫామ్ సాథీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ఆయనను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దశాబ్ది ఉత్సవాల్లో వివరించాలని సూచించారు. ఈ నెల 22 నుండి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో మరింతగా రెట్టింపు ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు దశాబ్ది ఉత్సవాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అన్ని సామాజిక వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు. రానున్న కాలంలో కులవృత్తుల దారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తృతంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

రైతులను మోసం చేసేందుకే ఉత్సావాలు

నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలంటూ రైతు దినోత్సవాన్ని జరపడం రైతులను మోసం చేయడమేనని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ ఆరోపించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకునే బీఆర్ఎస్ రైతు రుణమాఫీ చేయడంలోపూర్తిగా విఫలమైందన్నారు. వడగండ్ల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నేటికి పంట నష్టపరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. రైతు సబ్సిడీలను ఎత్తేసి రైతు బంధు పేరుతో మేము ఏదో గొప్పచేశామని చెప్పుకోవడం ఆ పార్టీ వారికే చెల్లుతుందని ఆరోపించారు. వడ్లను తరుగు పేరుతో మిల్లర్లు రైతులను దోపిడీచేస్తూ ఉంటే పట్టించుకోని అధికార పార్టీ పెద్దలు ఉత్సవాలు నిర్వహించుకోవడం విడ్డురంగా ఉందన్నారు.అమ్మిన పంటలకు నెలల తరబడి డబ్బుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఇబ్బడిముబ్బడిగా కరెంటు చార్జీలు పెంచి సామాన్యుడి నడ్డివిరిచిన ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో విద్యుత్ కార్యక్రమాలు నిర్వహించడం దేనికి నిదర్శనమన్నారు. సాగునీరు విషయానికి వస్తే బీఆర్ఎస్ చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రాణహిత చేవెళ్ల, సుజల స్రవంతి, బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకలన చేసి పనులు ప్రారంభించిన మాట వాస్తవం కాదానని ప్రశ్నించారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష నిర్వహణకు పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్







నవతెలంగాణ-కొండపాక

గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ గుర్చి పరీక్ష సెంటర్ల చీప్ సూపరిండెంట్లు, లైజన్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ప్లైయింగ్ స్క్వాడ్ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 11వ తేది ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో 20 సెంటర్ల లో 7786 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. టీఎస్పిఎస్సి బోర్డు వెలువరించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కటి చదువుతూ అధికారులకు వివరించారు. ప్రతి అధికారి పరీక్ష నిర్వహణ రోజు, ముందురోజు ఏం చేయాలి, ఏలా నిర్వహించాలి అనేక విషయాల గురించి దిశానిర్దేశం చేశారు. పరీక్ష సెంటర్లలో ప్రతి గదిని చెక్ చేయాలి. గదులలో పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యవంతంగా కూర్చునేలా ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు అన్ని ఉండేలా చూడాలి. అభ్యర్థుల సిట్టింగ్ అరెంజ్‌మెంట్ జాగ్రత్తగా చేయాలి. సీసీ కెమెరాలు సెంటర్ మొత్తం లేదా కనీసం చీప్ సూపరిండెంట్ రూంలో ఆయన తప్పనిసరిగా ఉండాలి. ఏ ఒక్క సిబ్బంది దగ్గర మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గడియారంకి సంబంధించినవి ఏవి ఉండకుండా చూసుకోవాలి. అభ్యర్థులు ఉదయం 8 గంటల నుంచి బయట చెకింగ్, బయోమెట్రిక్ అయిన తర్వాతనే లోనికి పంపాలి ఎట్టి పరిస్థితుల్లో 10:15కి గేట్ మూసివేయాలి. వికలాంగుల కోసం స్క్రైబ్‌లను అందుబాటులో ఉంచుకోవాలి. ఒక రోజు ముందే అన్ని పనులు పూర్తి చేయాలి. సెంటర్లలో చీప్ సూపరిండెంట్‌లదే పూర్తి బాధ్యత. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఓ శివప్రసాద్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

- యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

నవతెలంగాణ-దౌల్తాబాద్

తల్లిదండ్రులను మించిన దైవం లేదని మనం ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తల్లిదండ్రులు మనకు చేసిన సేవలు మర్చిపోవద్దని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో ఆయన తల్లిదండ్రులైన రణం ఈశ్వరమ్మ సాయ గౌడ్ల జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో గెలుపొందిన విజేతలకు దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి చేతుల మీదుగా విజయం సాధించిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.25 వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.15 వేల నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడారంగంలో చురుకుగా పాల్గొనాలని నేటి యువత స్మార్ట్ ఫోన్లకు బానిసలుగా మారి క్రీడలకు దూరమవుతున్నారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎదుగుదలను పొందొచ్చన్నారు. రణం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి తమని తమ తల్లిదండ్రులు కష్టపడి పైకి తెచ్చారన్నారు. జీవితంలో తల్లిదండ్రులకు ఎంత సేవ చేసినా తక్కువేనని ప్రతి ఒక్కరు విందులు పార్టీల పేర్లతో డబ్బులను వృధా చేయకుండా చదువుల కోసం డబ్బులు అవసరం ఉన్న వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని సూచించారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని విద్య వల్లనే పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. బడుగు బలహీన వర్గాల కు చెందిన యువత ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకొని



లక్ష్య సాధన దిశగా ప్రయత్నించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అన్నారెడ్డిగారి వెంకట్ రెడ్డి, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు తుమ్మ స్టీవెన్ రెడ్డి, సర్పంచ్ శివకుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, గంగాధరి రవి, టీఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే విద్యా ఉపాధి అవకాశాలు

- ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్వీ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాతనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు కోడెల నరేష్ యాదవ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం బొగ్గులోని బండ, బక్రి చెప్యాల గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్వీ ఆత్మీయ సమావేశాలను నిర్వహించి నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. బొగ్గులోని బండ బీఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షులుగా అందే అంకుశం, ఉపాధ్యక్షులుగా బైరి సాగర్ ప్రధాన కార్యదర్శిగా అందే యాదగిరితో పాటు 18 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బక్రి చెప్యాల గ్రామ శాఖ అధ్యక్షులుగా పెంబర్తి రాకేష్ ఉపాధ్యక్షులుగా జక్కుల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా జక్కుల ప్రశాంతతో పాటు 18 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొనాల రంగం, పయ్యావుల శ్యామ్, వాటు ప్రశాంత్, అందే నర్సింలు పాల్గొన్నారు.

11వ తేదీన కవి సమ్మేళనం

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-కొండపాక



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11వ తేదీన ఆదివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి ఆడిటోరియంలో జిల్లా స్థాయి కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవితలు ఉండాలన్నారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనాలనుకునేవారు వారి కవితలను ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాలంలోని డీపీఆర్ఓ కార్యాలయంలో నేరుగాగాని, 9949351664 వాట్సాప్ నెంబర్‌కుగాని వారి కవితలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు.

యువజన సంఘాల నూతన ఐక్య కమిటీ ఎన్నిక



- మండలాధ్యక్షుడిగా అక్కరవేణి పోచయ్య

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఆయా గ్రామాల్లోని 35 యువజన సంఘాలు కార్యవర్గ సభ్యులు నూతన ఐక్య కమిటీగా ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సుమారు 35 యువజన సంఘాల కమిటీల కార్యవర్గ సభ్యులు సమావేశమై నూతన మండల ఐక్య కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా అక్కరవేణి పోచయ్య ఉపాధ్యక్షులుగా కొత్త రాజ్ కుమార్, జేరిపోతుల మధు, ఎంబాలి సతీష్, గాజె రాజు, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి నరేశ్, సహాయ కార్యదర్శులుగా పులి రమేష్, ఏర్రల రాజు, కొడముంజ మహేందర్, జనుగా రాజు, దయ్యాల నరేష్, కోశాధికారిగా మిట్టపెల్లి చెన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన మండలాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిని కార్యవర్గ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.

పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

న తెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని శ్రీ శారదా నికేతన్ హైస్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తాము చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తుల గురించి వివరించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ చీకోటి రాముగుప్తా, రవి, ఎం శ్రీకాంత్, ఐత శ్రీకాంత్, నాగరాజు, కాశీనాథ్, పూర్వ విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు, ఒరిగామి, చిత్రలేఖనం, మ్యాజిక్, పాఠ్యపుస్తక అంశాలకు సంబంధించిన ప్రయోగాలపై ఐదు రోజులపాటు అవగాహన కల్పిస్తామని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మెలుగు బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి. జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం, సాదత్ అలీ, కిషోర్, బ్రహ్మం ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, దేవయ్య, రవి, రమేష్ లు పాల్గొన్నారు.

గంభీర్‌పూర్‌లో ఆత్మగౌరవ యాత్ర



నవ తెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన "దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర"లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందింది ఏమీలేదన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలు దోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. ఇటీవల మరణించిన మీరాపురం రాజవ్వ కుటుంబ సభ్యులకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ నరేందర్, భాస మధు, కొంగర రవి, గడిల గోపాల్ రెడ్డి, అమర్, విజయ్ గోపాల్ రెడ్డి, ఇస్తారిగల్ల మల్లేశం, దుబ్బారెడ్డి, మిద్దె రాజయ్య, రాజులు, దుర్గయ్య, తోట్ల చంద్రం పలువురున్నారు.

రోడ్డు నాణ్యతలో రాజీ పడొద్దు

ఎమ్మెల్యే రఘునందన్‌రావు



నవతెలంగాణ రాయపోల్

ఎన్నో సంవత్సరాల నుండి ధ్వంసమైన బీటీ రోడ్డు పునర్నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మంగళవారం అంకిరెడ్డిపల్లి నుండి రాంసాగర్ వరకు కొనసాగే బీటి రోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి రాంసాగర్ గ్రామం వరకు బీటి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. అంకిరెడ్డి పల్లి గ్రామం నుండి రాంసాగర్ వరకు 1.8 కిలోమీటర్లు సుమారు రూ.44 లక్షల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయి. నాణ్యత విషయంలో రాజీపడొద్దని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి' అని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో పల్పునూరి మల్లారెడ్డి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకుని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తపల్లి గ్రామంలో ఎర్రోళ్ల లక్ష్మయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ దౌల్తాబాద్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీటీసీ జోడు నవీన్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని షేర్ పల్లి బందారం గ్రామపంచాయతీ పరిధిలోని మధిర గ్రామమైన నర్సంపేటలో గల మహాత్మా జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో మంగళవారం కార్వేజా అగ్రి ఫైనాన్స్ తరపున కంపెనీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలందరూ పర్యావరణహితమైన జూట్ సంచులను ఉపయోగించాలన్నారు. మోటార్ సైకిల్ వాడకం బదులు సైకిళ్లు ఉపయోగించడం వల్ల కాలుష్యాన్ని మరింత తగ్గించవచ్చని సూచించారు. కార్యక్రమంలో వంచ జనార్దన్ రెడ్డి, సుధాకర్, డి వేణుగోపాల్, ఆర్గనైజర్ సిద్దయ్య, వెంకటేష్, స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు కనకయ్య, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

- ఏవోపై సర్పంచులు, ఎంపీటీసీల ప్రశ్నల వర్షం
- చికోడ్ ఫారెస్ట్ ఏరియా కబ్జా గురవుతున్న అధికారులు పట్టింపు లేదు
- ఫారెస్ట్ ఆఫీసర్ పొంతనలేని సమాధానం
- అటవీ హద్దులు తొలుగుతున్న నిర్లక్ష్యంగా అధికారులు



నవతెలంగాణ దుబ్బాక రూరల్

యాసంగిలో పంట నష్టపోయిన రైతుల జాబితా గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని, చికోడ్ గ్రామంలో ఫారెస్ట్ ఏరియా హద్దులను మార్చి అవసరమున్న వారికే కేటాయిస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మండల సర్వ సభ సమావేశంలో అధికారులపై ఎంపీటీసీలు, సర్పంచులు మండిపడ్డారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన దుబ్బాక మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో తొలుత ప్రజా ప్రతినిధులు వారి సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం యాసంగి పంటలో నష్ట పోయిన రైతుల వివరాలు ఇవ్వాలని, నష్టపరిహారం ఎప్పుడు అందుతుందని, ఇక గ్రామ పంచాయతీలో ఏఈవోల ద్వారా రైతుల వివరాలు ఎందుకు నమోదు చేయించలేదని సభలో పోతారం సర్పంచులు గడీల జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్, గుండా శంకర్, ఎంపీటీసీ రాంరెడ్డి వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్‌ను ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్లో ఏఏ పంటలను వేసుకోవాలో రైతులకు అవగాహన చేస్తున్నారా లేదా అని నిలదీశారు. ప్రయివేట్ ఫర్టిలైజర్ షాపుల్లో జైశ్రీరాం విత్తనాలు ఒక బ్యాగ్ గజ్వేల్‌లో రూ.700 ఉంటే దుబ్బాకలో రూ.950 విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి అధికారులు లైసెన్స్ రద్దయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో తమకు ఎలాంటి అధికారం లేదని సభలో ఏవో చెప్పడం చర్చనీయమైంది. మార్కెట్‌లో జనుము, పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుతం బడిబాట కార్యక్రమం గ్రామ గ్రామనా నిర్వహిస్తున్నామని ఎంఈవో చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో 25 పాఠశాలలు ఎంపికైతే తొలుత పద్మనాభునిపల్లి గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాల పనులు పూర్తయి ప్రారంభించామని తెలిపారు. పోతారం, చెల్లపూర్, ఆకారంలో 90 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించనున్నట్లు అందుకు ఆయా గ్రామాల సర్పంచులు సహకారం కావాలని కోరారు. ఎనగుర్తిలో 110 మంది విద్యార్థులు సరిపడా ఉపాధ్యాయ సిబ్బందికి లేక కొరతను ఎదుర్కొంటున్నామని వెంటనే ఆ సమస్య తీర్చాలని సర్పంచ్ గుండా శంకర్ ఎంఈవోను అడగగా ఇప్పటికే నివేదికను జిల్లా అధికారికి పంపామని మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లోని టీచర్లు త్వరలోనే వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కొరత ఇలాగే ఉంటే విద్యార్థుల భవిష్యత్ నష్టపోతారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. చికోడ్ గ్రామంలో ఫారెస్ట్ ఏరియా కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, అసలు ఫారెస్ట్ ఆఫీసర్ విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ఆఫీసులో కూర్చుని పనులు సాగిస్తున్నారని చికోడ్ ఎంపీటీసీ రాం రెడ్డి ఫారెస్ట్ అధికారి స్నేహలతపై మండిపడ్డారు. 2 వేల హెక్టార్లున్న ఫారెస్ట్ స్థలాన్ని 261 ఎకరాలు ఉందని సభలో ఫారెస్ట్ ఆఫీసర్ చెప్పారు. 'వన్య ప్రాణులు నీళ్ల తాగడానికి వేసిన బోర్లు పాడైతే పట్టించుకోకపోవడంతో అక్కడున్న జీవాలు దప్పిక కోసం బయటకు వరుగులు తీస్తున్నాయి. ఈ సమస్యను అధికారులు పట్టించుకోకుండా మార్కెట్‌లో మాంసం కొనుగోలు చేసుకుని వస్తున్న ఓ అమాయకుడిని చూసి అది జంతు మాంసమంటూ కేసులు నమోదు చేసి జైలు పంపిస్తున్నారు. ఈ విషయం మా దృష్టికి వస్తే అధికారితో మాట్లాడితే దురుసుగా మాట్లాడారు' అని సభలో ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అటవీ హద్దులు తొలుగుతున్నా అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఫారెస్ట్ ఆఫీసర్ మాట్లాడిన తీరుపై ఎంపీటీసీ రాంరెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ మహిళ సభ్యురాలు మండిపడ్డారు. సంభాషణ తీరు మార్చుకోవాలని ఫారెస్ట్ అధికారికి ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర శర్మ సూచించారు. స్మశానవాటికలో నీటి సదుపాయం కోసం విద్యుత్ సౌకర్యం కల్పించాలని, కరెంట్ లేక అక్కడున్న మొక్కలు ఎండిపోతున్నారని చౌదర్ పల్లిసర్పంచ్ కుమార్ ఏఈ కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. మిగతా శాఖల అధికారులు సభలో ప్రసంగించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి, పీఏసీఎస్ షేర్ల కైలాసం, వలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

ప్రశంస పత్రాలు అందజేసిన అదనపు కలెక్టర్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మీ సేవా రంగంలో అత్యధిక లావాదేవీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 మందికి అదనపు కలెక్టర్ రమేష్ అవార్డులను అందజేశారు. తెలంగాణ పారిశ్రామిక ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఐ.టి. రంగంలో వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 మందిని తెలంగాణా రాష్ట్ర ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కార్యాలయం ఎంపిక చేసి జాబితా పంపిందని ఆయన తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లాలో 66 మీ సేవా కేంద్రాలకుగాను అత్యధిక లావాదేవీలు, ఆధార్ నిర్వహించిన ప్రభుత్వ ప్రైవేట్ మీ సేవా కేంద్రం విలేజ్ లెవెల్ ఎంట్రప్రెన్యూర్‌లకు ఈ అవార్డులు అందజేశామన్నారు. మెదక్‌కు చెందిన సుమలత, నరేష్, రాజు, చేగుంటకు చెందిన సాయిబాబు, చిన్న శంకరంపేటకు చెందిన రంజిత్ కుమార్, రాధిక, నర్సాపూర్‌కు చెందిన విజయ్ కుమార్‌లతో పాటు టి ఎస్ టి ఎస్ ఎస్ జిల్లా మేనేజర్ శశికాంత్‌లకు ప్రశంస పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, కలెక్టరేట్ ఏఓ హరిదీప్ సింగ్, విఎల్ఈలు ఉన్నారు.

నేటి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవానికి ఆహ్వానం



నవతెలంగాణ ములుగు

మండలంలోని కొట్యాల గ్రామంలో మల్లికార్జునస్వామి, ముత్యాలమ్మ ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం ఈ నెల 7న జరగనుంది. తమిళనాడులోని మహాబలిపురం శిల్పులు అక్కడి శిలలతో మల్లికార్జునస్వామి, అమ్మ వారు, గణపతి, శివలింగం, నంది, వీరభద్రుడి విగ్రహ లను చేశారు. ముత్యాలమ్మ విగ్రహాన్ని వరంగల్ నుంచి తెప్పించారు. ఈ ఉత్సవంలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు. అఖిల భారత యాదవ సంఘం కుచ్చారం రవీంద్ర యాదవ్ జిల్లా కార్యదర్శి మెదక్ జిల్లా అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి ములుగు మండల అధ్యక్షుడు నూనె వెంకటేష్ యాదవ్ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ మారబోయిన బాబు యాదవ్ కొట్యాల మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ సిద్దిపేట జిల్లా సదర్ కమిటీ మహేష్ యాదవ్ వంటిమామిడి సర్పంచ్ మహేష్ యాదవ్ లక్ష్మక్క పల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ పల్లె మహేష్ యాదవ్ నారాయణ యాదవ్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని భారతీయ జనతా పార్టీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు గోల్కొండ లత అన్నారు. మంగళవారం నారాయణ రావుపేట మండలం బంజర పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషణ్ అభియాన్ లో భాగంగా బంజర పల్లె గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించాలని సూచించారు. నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నగేష్, అజయ్ రెడ్డి, పరశు రాములు, అనిల్ రెడ్డి, నవీన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బుక్ చేసుకుంటే గిఫ్ట్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

వివాహ శుభకార్యాలకు ఆర్టీసీ బస్సు బుక్ చేసుకుంటే నవ దంపతులకు రూ.500 గిఫ్ట్ ప్యాక్ ఆర్టీసి తరఫున ఇస్తామని డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం డిపో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ బస్సు డిపో లాభాల్లో నడుస్తోందని తెలిపారు. జూన్ 1 నుండి 6 వరకు రూ.2.12 లక్షల లాభం డిపోకు సమకూరినట్టు వెల్లడించారు. హుస్నాబాద్ డిపో పరిధిలో 20 మంది ఆర్టీసీ విలేజ్ ఆఫీసర్లను నియమించనున్నామని, ఈనెల 9 వ తేదీన వారికి బాధ్యతలు అప్పగించి ప్రత్యేకమైన కిట్లను అందించడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచులు, ప్రజలతో మమేకమై ఆర్టీసీ తరపున సేవలను ఎప్పటికప్పటికీ తెలియజేస్తామని అన్నారు.